


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com

www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 139 | వెల : 4 | ఆదివారం 04 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## అమరావతి అభివృద్ధితో
# ఎపికి మహర్దశ

- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- ఎపి అభివృద్ధిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం



**అమరావతి,మే3:** ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర,

వివరాలు 2లో

## విద్యా వ్యవస్థ పటిష్టత కోసం
# ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- నిరుపేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టత కోసం ప్రత్యేక దృష్టి సారించిందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గుడిమల్కాపూర్‌లో హైదరాబాద్ 2వ ఎడ్యుకేషన్ ఎక్స్ పో 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎక్స్‌పో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, నిరుపేద విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించేందుకు ఇంటిగ్రెటెడ్ పాఠశాల లను ఏర్పాటు చేయ నుందని ఆయన తెలిపారు. నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీ, స్పోర్ట్ యూనివర్శిటీ, రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వెనుకబడిన ముస్లిం విద్యార్థులకు ప్రభు త్వం చేయూత అందిస్తుందని, మైనార్టీ కమ్యూనిటీల్లో

వివరాలు 2లో

## రహదారుల అభివృద్ధితోనే
# పెట్టుబడులు సాధ్యం

- తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి
- రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మే3:** రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని,

వివరాలు 2లో



## గోవా లైరాదేవి ఆలయంలో
# తొక్కిసలాట

### - ఆరుగురు వ్యక్తుల దుర్మరణం

**పనాజీ,మే3 :** గోవాలోని లైరా దేవి ఆలయ జాతరలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. శిర్గావ్‌లోని ఆ ఆలయంలో ఈ ఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున... సుమారు 4 నుంచి 4.30 నిమిషాల మధ్య ఆలయంలో భక్తులు ఒక్కసారిగా ఒకరిపై ఒకరు

వివరాలు 2లో

## పారదర్శకంగా
# ఇందిరమ్మ ఇళ్ల పథకం

- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్,మే3:** పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్

వివరాలు 2లో



## 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టి ఏం తీసుకొచ్చావు రేవంత్: హరీష్‌రావు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం

వివరాలు 2లో

## ధాన్యం దిగుబడుల్లో
# తెలంగాణ నంబర్ వన్

- రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




**హనుమకొండ,మే3:** ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో

వివరాలు 2లో

## తెలంగాణలో
# మూడ్రోజులు వర్షాలు

### - పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక



**హైదరాబాద్,మే3:** తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపో తున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకా కుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతు న్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయ ంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది.

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## విద్యా వ్యవస్థ పటిష్టత కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

పేద ముస్లిం విద్యార్థులకు చేయూత అందిం చాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. అనంతరం ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థుల తో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమ ంలో ఇర్ఫాన్ అజీజ్, యూనిసెఫ్ చీఫ్ డాక్టర్ జీలేలం టాఫెస్సె, అబ్దుల్ ఖాదీర్, జునైద్ బహెల్మి, జీనత్ ఇక్బాల్, రెహన్ సూరి, ఐజాజ్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## గోవా లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

తోసుకున్నారు. అర్ధరాత్రి అగ్నిదివ్య అనే కార్యక్రమం జరిగిన తర్వాత తొక్కిసలాట చోటుచేసుకున్నది.జాతరలో భాగంగా ఆల య సమీపంలోని అగ్నిగుండం చుట్టూ భక్తులు తిరుగుతూ తమ కోర్కెల్ని చెప్పుకుంటారు. అగ్ని దివ్య చుట్టు తిరగడం ఇక్కడ సంప్రదాయం.ఆ నిప్పుల కుప్ప మీద నడుస్తారు కూడా. అయితే తొక్కిసలాట జరిగిన సమయంలో.. భక్తులు అక్క డే ఉన్నారా లేదో స్పష్టంగా తెలియదు. కానీ జనం కిక్కిరిసి పోవడంవల్ల తొక్కిసలాటజరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

## 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టి ఏం తీసుకొచ్చావు రేవంత్: హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్(నరేగా) పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని పేర్కొన్నారు. 2024 - 25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## అధికారిపై చేయిచేసుకున్న కార్పోరేటర్‌పై కేసు

**హైదరాబాద్,మే3 :** అధికారిపై చేయిచేసుకున్నందుకు గాను భాజపాకి చెందిన కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిపై రాకేశ్ జైస్వాల్ దాడి చేయడంతో.. ఆయనపై కేసు నమోదు చేసినట్లు- పోలీసులు వెల్లడించారు. ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ స్పందించారు. అధికారులపై దాడులు చేస్తే సహించబోమన్నారు. అధికారులను పిలిచి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసినట్లు- అబిడ్స్ పోలీసులు కమిషనర్‌కు వివరించారు.

## హరిరామ్ ఆస్తులపై ఏసిబి ఆరా

### - హరిరామ్ వెనక ఉన్న వారి కూపీలాగే యత్నం

**హైదరాబాద్,మే3 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఈఎన్‌సి హరిరామ్ ఏసీబి కస్టడి కొనసాగుతోంది. ఇప్పటికే హరిరామ్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈఎన్‌సీ హరిరామ్ ను ఐదు రోజుల పాటు కస్టడీకి అనుమతిచ్చింది కోర్టు. శుక్రవారం హరిరామ్ ను చంచల్‌గూడ జైలు నుంచి ఏసీబి కస్టడులోకి తీసుకుంది. ఏసీబీ ప్రధాన కార్యాలయంలో హరిరామ్ ఆస్తులపై ఏసీబీ ఆరా తీస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 13 కోట్ల రూపాయల ఆస్తులను గుర్తించింది ఏసీబి. బహిరంగ మార్కెట్ వీటి విలువ పదిరెట్లు-. వంద కోట్లకు పైగా హరిరామ్ ఆస్తులను గుర్తించింది ఏసీబి. మంగళవారం వరకు హరిరామ్ ను ఏసీబి విచారించనున్నది. కస్టడీలో భాగంగా హరి రామ్ కు చెందిన లాకర్లను ఓపెన్ చేయనున్నది ఏసీబి. లాకర్లు ఓపెన్ చేస్తే హరీ రామ్ ఆస్తుల విలువ పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు. ఇంత భారీ స్థాయిలో ఆస్తులను కూడా పెట్టిన హరిరామ్ వెనకాల ఉన్నది ఎవరు అన్న కోణంలోనూ విచారిస్తోంది ఏసీబీ. హరి రామ్ ఇంట్లో సోదాల సమయంలో స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల వివరాలు సేకరిస్తోంది. స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల పై ఉన్న పేర్లు, వారితో ఉన్న సంబంధాలు పై ఆరా తీస్తున్నారు అధికారులు. హరిరామ్ కు పలువురు బినామీలు ఉన్నట్లు-గా గుర్తించారు.

## అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ- సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

## రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్- విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు-, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

(మొదటి పేజీ తరువాయి)

అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

## ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం,



యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండి ంచారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

## పునరుజ్జీవన దిశగా ప్రాణహిత-చేవెళ్ల: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి,మే3 :** జిల్లాలోని మల్టీస్టేజ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన ప్రాణహిత-చేవెళ్ల పునరుజ్జీవన దిశగా సాగుతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అనంతరం మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి ప్రజల జీవనాధారం ఈ ప్రాజెక్టు అని పేర్కొన్న ఆయన, ప్రాజెక్టు పూర్తయితే కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో రూ.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఇటీ-వల ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమీక్షలో కూడా ప్రాజెక్టు పురోగతిపై చర్చించామని తెలిపారు. కొండం చెరువు వద్ద ప్రాణహిత ప్రాజెక్టు ప్రాథమికంగా 0.80 టీ-ఎంసీలకు డిజైన్ చేయబడిందని, అయితే గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దీనిని 3.5 టీ-ఎంసీలకు పెంచారని షబ్బీర్ అలీ వివరించారు. ఇది వల్ల 9 గ్రామాలు , తండాలు ముంపుకు గురవుతాయని స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీ-వల జరిగిన సమీక్షలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సైతం అభ్యంతరాలు తెలిపారని వెల్లడించిన షబ్బీర్ అలీ, త్వరలో పాత డిజైన్ ప్రకారమే పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పురోగతిలో భాగంగా ప్రభుత్వంస్థాయిలో భూసేకరణకు రూ. 23.15 కోట్ల నిధులు విడుదల చేయబడ్డాయని షబ్బీర్ అలీ తెలిపారు. దీంట్లో భాగంగా మొదటి విడతగా 316 ఎకరాల భూసేకరణను చేపట్టనున్నట్లు-, మొత్తం 619 మంది రైతులకు పరిహారం చెల్లించే పక్రియ ప్రారంభం అయిందని పేర్కొన్నారు. తిమ్మక్‌పల్లి వద్ద 1.4 టీ-ఎంసీల పనులు వారం రోజుల్లో ప్రారంభిస్తామని, వెంటనే రెండో విడత భూసేకరణ ప్రారంభమవుతుందన్నారు. మొత్తం ప్రణాళిక ప్రకారం కామారెడ్డి నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు.

## బడుగువర్గాల ఆశాజ్యోతి దామోదరం

### ● 7న సంజీవయ్య వర్ధంతి వేడుకలు: విహెచ్



**హైదరాబాద్,మే3 :** బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని మాజీ ఎంపి వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏ-కై-క ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేతిరెడ్డి ఎంట్రీ.. పోలీసులకు పనే



**అనంతపురం:**ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిపత్రి నియో జకవర్గంలో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. గత ఏడాది ఎన్ని కల అనంతరం.. చోటు చేసుకున్న పరిణామాలు.. మధ్యలో జరిగిన రాజకీయ దుమారం వంటివాటిని దృష్టిలో పెట్టుకుని.. పోలీసులు ఇక్కడ వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై నియో జక వర్గం నుంచి బహిష్కరణ వేటు వేశారు. దీంతో దాదాపు 7-8 మాసాలుగా కేతిరెడ్డి హైదరాబాద్ లో ఉంటు న్నారు.ఏదైనా అవసరమై.. ఆయన నియోజకవర్గానికి రావాలని అనుకున్నా ముందుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి ప ర్మిషన్ తీసుకుని అవసరమైన పనులు చక్కబెట్టుకుంటున్నారు. మళ్లీ ఆవెంటనే ఆయన నియోజక వర్గం వీడి వచ్చేస్తున్నారు. గత ఏడాది ఎన్నికల సమయంలో చేసిన సవాళ్లు.. జేసీ బ్రదర్స్‌వర్సెస్ కేతిరెడ్డికి మధ్య ఉన్న పొలిటికల్ వైరల్ కారణంగా.. అనేక సందర్భాల్లో నియోజకవర్గంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. దీంతో పోలీసులు ఆయనను బయటకు పంపించారు.అయితే.. తాజాగా హైకోర్టును ఆశ్రయించిన పెద్దారెడ్డి.. కోర్టు నుంచి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకో గలిగారు. నియోజకవర్గంలో నివసించేందుకు.. అక్కడ నుంచే రాజకీయాలు చేసుకునేందుకు హైకోర్టు పెద్దారెడ్డికి అనుమతి ఇచ్చింది. దీంతో ఇప్పటి వరకు ఎదురు చూసిన కేతిరెడ్డి అభిమానులు.. సంబరా లు చేసుకుంటున్నారు. అయితే.. ఇవి కూడా టీడీపీ నాయకులను కవ్వించేలా ఉంటున్నాయన్న విమ ర్శలు వస్తున్నాయి.అంటే.. కేతిరెడ్డి ఎంట్రీతో మళ్లీ తాడిపత్రి రాజకీయాలు తాటతీసే స్థాయికి చేరుకున్నాయి. నియోజకవర్గం లో ఆయన ఎంట్రీ తో మరిన్నిఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. దీంతో తాజాగా తాడిపత్రిలో 144 సెక్షన్ విధించారు. ఇక, కేతిరెడ్డి ఎంట్రీ నేపథ్యంలో నిలువెత్తు ఫ్లెక్సీలను అభి మానులు ఏర్పాటు చేశారు. అయితే.. ఈ పరిణామాలను జేసీ వర్గీయులు నిశితంగా గమనిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్నది ఉత్కంఠగానే ఉంది.

## డాలర్‌కు షాక్ ఇచ్చిన రూపాయి లాభాల్లో రికార్డు



**అమెరికా:**భారతీయ రూపాయి శుక్రవారం అమెరికన్ డాలర్‌పై తన సత్తా చాటింది. దేశీయ స్టాక్ మార్కెట్లు మంచి లాభాలతో దూసు కుపో తుండటం, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతుండటం, అలాగే భారత్ , అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉండటంతో రూపాయి విలువ ఒక్కసారిగా పెరిగింది.ఇంకా చెప్పాలంటే, ఏప్రిల్ నెలలో మన దేశం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లను సాధించింది. ఏకంగా రూ. 2.37 లక్షల కోట్లు వసూలు కావడం నిజంగా గొప్ప విషయం. ఇది గత సంవత్సరం కంటే 12.6 శాతం ఎక్కువ. ఈ భారీ వసూళ్లు మన ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా ఉందో తెలియజేస్తున్నాయి. దీనివల్ల పెట్టుబడిదారుల్లో మరింత నమ్మకం పెరిగింది.అంతేకాదు, విదేశీ పెట్టుబడిదారులు కూడా మన దేశంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏప్రిల్ 30, 2025న విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా రూ. 50.57 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మన దేశీయ పెట్టుబడిదారులు కూడా ఏమీ తక్కువ తినలేదు. వారు ఏకంగా రూ. 1,792.15 కోట్ల విలువైన షేర్లను కొన్నారు. ఇది మన ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్నిచ్చింది. ప్రస్తుతం అమెరికా, చైనా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు కూడా సానుకూలంగా ఉండటంతో రూపాయి విలువ మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.ఈ అన్ని కారణాల వల్ల శుక్రవారం రూపాయి ఒక్కసారిగా 69 పైసలు పెరిగి, ఒక డాలర్‌కు రూ. 83.85 వద్ద ట్రేడ్ అయింది. అంతకు ముందు రోజు ముగింపు ధర రూ. 84.54గా ఉంది. రోజంతా రూపాయి విలువ రూ. 83.76 నుంచి రూ. 84.0025 మధ్యలో కదలాడింది. మొత్తానికి చూసుకుంటే..మన దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుండడం, పెట్టుబడులు బాగా వస్తుండటంతో రూపాయి తన పరుగును కొనసాగిస్తోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలం పుంజుకోవడం మన దేశ ఆర్థిక భవిష్యత్తుకు చాలా మంచి సంకేతంగా పరిగణించవచ్చు.

## ఆలయం వద్ద తొక్కిసలాట 6గురు దుర్మరణం



**గోవా:**పర్యాటక ప్రాంతమైన గోవాలో ఘోరం చోటు చేసుకుంది. ఇక్కడి ఒక దేవాలయంలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆరుగురు దుర్మణం పాలు కాగా.. యాభై మంది గాయ పడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా మారింది. ఈ విషాదకర ఉదంతం శిర్గావ్ లోని లైరాయ్ ఆలయంలో చోటు చేసుకుంది. ఆరుగురు మరణించటంతో పాటు యాభై మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో.. మృతుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు.గోవాలోని శ్రీలైరాయ్ ఆలయంలో ఈ రోజు నుంచి వార్షిక జాతర మొదలైంది. లైరా దేవి ఆలయంలో ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పంచమి రోజున జాతర వైభవంగా జరుగుతుంది. దీనికి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. గోవా నలుమూలల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు.ఈ ఆలయంలో దశాబ్దాలుగా ఒక ఆచారం ఉంది. నిప్పుల మీద నడిచే ఈ ఆచారానికి ఈ తెల్లవారుజామున పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. దీంతో.. రద్దీ ఒక్కసారిగా అమాంతం పెరిగింది. భక్తుల మధ్య చోటు చేసుకున్న తొక్కిసలాటతో గందరగోళ పరిస్థితులు చోటు చేసుకున్నాయి.దీంతో.. ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరణించిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. అత్యవసర సేవల సిబ్బంది.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. జాతర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు వస్తారన్న విషయం తెలిసినప్పటికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయకపోవటం కూడా ఈ విషాదానికి కారణంగా చెబుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో వారికి స్వీట్ వార్నింగ్ ఇచ్చిన మంత్రి



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇల్లు కట్టిం చాలన్న లక్ష్యంతో ఇంది రమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసి ందే. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపే దలకు గృహ నిర్మాణాలను చేపట్టింది. అర్హులైన వారికి ఈ పథకం వర్తించాలని భావించి సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసింది. ఇక ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి శరవేగంగా పనులు జరిగేలా చూస్తోంది.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలుఇక ఈ క్రమంలోనే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం పైన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం నిజమైన అర్హులకు మాత్రమే వర్తించాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అందుకే లబ్దిదారుల ఎంపిక నేరుగా వారి వద్దకే వెళ్లి చేసినట్టు ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎక్కడ ఎటువంటి తప్పు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఇంజనీర్ లది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.న్యాక్ లో శిక్షణ పూర్తి చేసుకున్న 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి లభించగా, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి పొందిన ఇంజనీర్లు గృహనిర్మాణశాఖ కు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.తప్పు జరిగితే కఠిన చర్యలుఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో తప్పు జరిగింది అని తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

ఈ మేరకు త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఎక్కడైనా తప్పు జరిగినట్టు తెలిస్తే ఎవరైనా సరే తక్షణం ఆ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం నిరుపేదలకు అందించే ఏ పథకం అయినా పారదర్శకంగా అమలు జరగాలని చూస్తున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజలకు రేషన్ రెడీ చేసుకోమని పాక్ ప్రభుత్వం ఆర్డర్లు



**న్యూఢిల్లీ:**పహల్గాంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపేసిన ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధం వస్తుందేమో అనే భయం అందరిలోనూ నెలకొంది. ఆ దెబ్బకు గట్టిగా బదులివ్వాలని ఇండియా కూడా రెడీ అవుతుంది. సైనిక చర్య తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలోనే ఇండియా చాలా స్ట్రాంగ్ డెసిషన్లు తీసుకుంటూ పాకిస్తాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ బోర్డర్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎల్వోసీ దగ్గర పాక్ సైనికులు పదే పదే కవ్వింపు చర్యలకు దిగుతు న్నారు. కుప్వారా, బారాముల్లా, పూంచ్, అక్నూర్, నౌషేరా సెక్టార్లలో పాక్ బలగాలు చేస్తున్న ఆగడాలను ఇండియా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. ఇక ఇండియా తమపై యుద్ధానికి వస్తుందనే భయంతో పాకిస్తాన్ ఒకవైపు తన సైన్యాన్ని సిద్ధం చేసుకుంటూనే మరోవైపు అక్కడి ప్రజలకు కూడా కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తోంది.పాక్ ప్రజలకు ఏం చెప్పారంటే?పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ఇండియా దాడి చేస్తుందనే భయంతో పాక్ అక్కడి ప్రజలకు సైనిక శిక్షణ ఇస్తోంది. అంతేకాదు, పీఓకేలో బంకర్లను కూడా రెడీ చేస్తున్నారు. ఏ క్షణమైనా ఇండియా దాడి చేసే అవకాశం ఉందని అక్కడి ప్రజలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, మందులు సిద్ధం చేసుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఆర్డర్ వేసింది.మదర్సాలపై దాడి చేస్తారని టెన్షన్‌ఇంకా, యుద్ధానికి కూడా రెడీగా ఉండాలని అక్కడి ప్రజలకు చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఉగ్రవాదుల శిక్షణ శిబిరాలకు అడ్డాగా మారిందని ఇండియా భావిస్తోంది. అందుకే ఆ మదర్సాలపై ఇండియా టార్గెట్ చేస్తుందని పాకిస్తాన్ భయపడుతోంది.చిన్న పిల్లలకు కూడా ఆయుధ శిక్షణపాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని దాదాపు వెయ్యి మదర్సాలను పది రోజుల పాటు మూసేశారు. పీఓకేలో పిల్లలకు కూడా పాకిస్తాన్ ఆయుధ శిక్షణ ఇస్తోంది. ఇది నిజంగా చాలా ఆందోళన కలిగించే విషయం. ఏదేమైనా భయం గుప్పిట్లో ఉన్న పాకిస్తాన్ యుద్ధం వస్తుందనే టెన్షన్‌లో పీఓకేలోని తమ ప్రజలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా తీసుకుంటున్న చర్యలు పాకిస్తాన్‌ను బాగా భయపెడుతున్నాయి. తమ భూభాగంపై ఇండియా దాడి చేస్తుందేమో అనే భయంతో అక్కడి ప్రభుత్వం ప్రజలను సిద్ధం చేస్తోంది. రెండు నెలలకు సరిపడా రేషన్ సిద్ధం చేసుకోమని చెప్పడం, బంకర్లు తవ్వించడం, సైనిక శిక్షణ ఇవ్వడం చూస్తుంటే, పాకిస్తాన్ నిజంగానే యుద్ధం వస్తుందని భయపడుతున్నట్లుంది. మరోవైపు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఉగ్రవాదుల స్థావరంగా ఇండియా భావిస్తోంది. ఒకవేళ ఇండియా సైనిక చర్యకు దిగితే, ఆ ప్రాంతంలోని ఉగ్ర శిబిరాలను టార్గెట్ చేసే అవకాశం ఉంది. అందుకే పాకిస్తాన్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. అయితే, చిన్న పిల్లలకు ఆయుధ శిక్షణ ఇవ్వడం అనేది చాలా ప్రమాదకరమైన విషయం. ఇది ఉగ్రవాదాన్ని మరింత పెంచే అవకాశం ఉంది.

# సరదా కోసం కొండెక్కితే కోట్ల నిధి దొరికింది



**హైదరాబాద్ :**ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడుపుదామని పర్వతం పైకి హైకింగ్‌కు వెళ్లిన ఇద్దరు ఔత్సాహికులకు ఊహించని అదృష్టం వరించింది. చెక్ రిపబ్లిక్‌లోని ఈశాన్య పర్వత ప్రాంతాల్లో వారికి కోట్లాది రూపాయల విలువైన నిధి లభించింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఈ ఘటన వెలుగు చూసింది.చెక్ రిపబ్లిక్‌లోని సుందరమైన పోడ్కర్కోనోసి పర్వతాల్లో ఇటీవల ఇద్దరు పర్యాటకులు హైకింగ్ చేస్తూ వెళ్లారు. అలా వెళ్తుండగా వారికి ఒక ప్రాంతంలో 598 బంగారు నాణేలు, విలువైన ఆభరణాలు, పొగాకు సంచులు కనిపించాయి. ఒక్కసారిగా అన్నింటినీ చూసిన ఆ పర్యాటకులు ఆశ్చర్యంతో నివ్వెరపోయారు.వెంటనే వారు ఈ విషయాన్ని అధికారులకు తెలియజేశారు. ప్రస్తుతం ఈ నిధి మొత్తం ఈస్ట్ బొహెమియన్ మ్యూజియంలో భద్రపరచబడింది. ఈ అద్భుతమైన ఆవిష్కరణ ఫిబ్రవరి నెలలో జరిగినప్పటికీ, మ్యూజియం అధికారులు తాజాగా ఈ విషయాన్ని వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న బంగారు నాణేలు సుమారు 1808 కాలం నాటివిగా గుర్తించారు. ఈ నాణేలు ఫ్రాన్స్, బెల్జియం, ఒట్టోమాన్ సామ్రాజ్యం వంటి వివిధ ప్రాంతాలకు చెందినవిగా నిర్ధారించారు. వీటిని 1921 తర్వాత, బహుశా సుమారు వంద సంవత్సరాల క్రితం ఏదైనా అనిశ్చిత పరిస్థితుల్లో భూమిలో దాచిపెట్టి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.మ్యూజియం ఉన్నతాధికారి ఒకరు ఈ విషయంపై మాట్లాడుతూ, "హైకర్స్ ఆ సంపదను మాకు చూపించినప్పుడు నేను తీవ్రంగా ఆశ్చర్యపోయాను. వీటిని ఇంకా సమగ్రంగా విశ్లేషించాల్సి ఉంది. అయితే, ప్రాథమిక అంచనా ప్రకారం, ఈ విలువైన లోహాల విలువ దాదాపు రూ. 2.87 కోట్లు (340,000 డాలర్లు) ఉండవచ్చు" అని తెలిపారు. విలువైన వస్తువులను నిధుల రూపంలో భూమిలో దాచిపెట్టడం అనేది చరిత్రపూర్వ కాలం నుంచి ఉన్న ఆచారమేనని, అనిశ్చిత పరిస్థితుల్లో భద్రత కోసం దాచి, తర్వాత తీసుకోవాలనే ఉద్దేశంతో ఇలా చేసి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలు ఈ నిధిని దాచి ఉండవచ్చనే వాదన కూడా ప్రచారంలో ఉంది.కాగా చెక్ రిపబ్లిక్ చట్టాల ప్రకారం, ఇలాంటి నిధులు లభించినప్పుడు, వాటి విలువలో పది శాతం వరకు నిధిని కనుగొన్న వ్యక్తులకు లభించే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రకృతిని ఆస్వాదిద్దామని వెళ్లిన వారికి ఈ విధంగా కోట్లలో నిధి లభించడం నిజంగా అపూర్వమైన సంఘటన అని చెప్పవచ్చు.

# తెలియదు.. మరచిపోయా.. గుర్తులేదు లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కేసిరెడ్డిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు రెండో రోజు ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో ఏ8 చాణక్యను సైతం ప్రశ్నిస్తున్నారు. ఏ1 కేసిరెడ్డిని వారం రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం జైలు నుంచి తమ కస్టడీకి తీసుకున్న సిట్ కేసిరెడ్డిని అన్ని విధాలుగా విచారిస్తోంది.లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి అన్నీ తానై దందా నడిపినట్లు సిట్ పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే తనకేం తెలియదని, స్కాంతో తనకు సంబంధం లేదని కేసిరెడ్డి వాదిస్తున్నట్లు సమాచారం. అయితే పోలీసులు తమ వద్ద ఉన్న ఆధారాలు, కాల్ డేటా, బ్యాంకు లావాదేవీల స్టేట్‌మెంట్లను చూపి కేసిరెడ్డితో మాట్లాడిస్తున్నారు. పోలీసుల ప్రశ్నలకు నిందితుడు కేసిరెడ్డి సరైన రీతిలో సమాధానాలు చెప్పడం లేదని అంటున్నారు.ఇక ఇదే సమయంలో ఏ8 చాణక్యను సైతం పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితులు ఇద్దరిని కలిపి విచారిస్తున్నారా? లేక వేరువేరుగా ప్రశ్నిస్తున్నారా? అనే విషయమై స్పష్టత రావాల్సివుంది. కస్టడీలో కేసిరెడ్డి చెప్పే సమాచారం కేసు విచారణకు కీలకంగా మారుతుందని సిట్ అధికారులు చెబుతున్నారు. స్కాం ఎలా చేసింది? డబ్బు ఎలా తీసుకుని, ఎక్కడికి చేర్చింది? అనే విషయాల చుట్టూనే ఎక్కువ ప్రశ్నలు అడుగుతున్నట్లు చర్చించుకుంటున్నారు. అయితే కేసిరెడ్డి మాత్రం అందరు నిందితులు చెబుతున్నట్లే తెలియదు, మరచిపోయా, గుర్తులేదు అన్న పదాలనే వల్లె వేస్తున్నట్లు చెబుతున్నారు.మరోవైపు కేసిరెడ్డి విచారణ అప్డేట్స్ కోసం కేసులో మిగిలిన నిందితులు, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేసిరెడ్డి నోరు విప్పితే పెద్ద వికెట్లకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని చర్చించుకుంటున్నారు. ప్రధానంగా మాజీ సీఎం జగన్ ప్రభుత్వంలో ఆయన కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ ప్రతినిధి బాలాజీ గోవిందప్పను అరెస్టు నుంచి మినహాయించలేమని కోర్టు తేల్చిచెప్పడంతో వారి పరిస్థితి ఏంటన్న చర్చ జరుగుతోంది. మొత్తానికి కేసిరెడ్డి విచారణ జరుగుతుండగానే మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

# పాక్‌కు దిమ్మతిరిగే షాక్ దిగుమతులపై భారత్ పూర్తి నిషేధం




**న్యూఢిల్లీ:**పహల్గాంలో టూరిస్టుల మీద ఉగ్రవాదులు దాడి చేసిన సంగతి తెలిసిందే. దానితో ఇండియాకు పాకిస్తాన్ కు మధ్యలో మంటలు రాజుకున్నాయి. అప్పటినుంచే మనోళ్లు పాక్‌తో అన్ని దౌత్య సంబంధాలు తెంచుకున్నారు. ఇప్పుడు తాజాగా ఇంకో పెద్ద షాక్ ఇచ్చారు. పాకిస్తాన్ నుంచి వచ్చే ఏ ఒక్క వస్తువునూ దిగుమతి చేసుకోకూడదని తెగేసి చెప్పేశారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ దీనికి సంబంధించి ఒక ఆర్డర్ కూడా పాస్ చేసింది. మన దేశ భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పాకిస్తాన్ నుంచి మన దేశానికి వచ్చే అన్ని రకాల సరుకులపై ఈ నిషేధం వర్తిస్తుందట."పాకిస్తాన్‌లో తయారయ్యే లేదా అక్కడి నుంచి ఇండియాకు వచ్చే ఏ ఒక్క వస్తువును కూడా డైరెక్ట్‌గా కానీ, ఇన్ డైరెక్ట్‌గా కానీ దిగుమతి చేసుకోం. ఇదివరకే పర్మిషన్ ఉన్నా సరే, ఫ్రీగా వచ్చేవి అయినా సరే పాకిస్తాన్ నుంచి ఏమీ రానివ్వం. ఈ రూల్ ఇప్పుడే అమల్లోకి వస్తుంది. మళ్లీ చెప్పేంత వరకు ఇట్లానే ఉంటుంది. ఒకవేళ ఎవరికైనా ఏమైనా మినహాయింపులు కావాలంటే, ముందుగా ఇండియా గవర్నమెంట్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలి" అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ ఆర్డర్‌లో తేల్చి చెప్పింది.ఇండియా, పాకిస్తాన్ మధ్య జరిగే వ్యాపారానికి ఒకే ఒక దారి ఉండేది. అదే అటారీ-వాఘా బోర్డర్. దాన్ని కూడా ఎప్పుడో మూసేశారు. ఇక 2019లో పుల్వామాలో బాంబు పేలుడు జరిగినప్పటి నుంచే పాకిస్తాన్ నుంచి మనం చాలా తక్కువ వస్తువులు తెచ్చుకుంటున్నాం. పాక్ వస్తువులపై మన గవర్నమెంట్ ఏకంగా 200 శాతం ట్యాక్స్ వేసింది. కొన్ని రకాల మందులు, పండ్లు, నూనె గింజలు లాంటి కొన్నే తెచ్చుకుంటున్నాం. లెక్కల ప్రకారం చూసినా ఈ దిగుమతులు చాలా తక్కువే. 2024-25లో ఇండియా నుంచి పాకిస్తాన్‌కు దాదాపు 447.65 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి కాగా, అక్కడి నుంచి మనం తెచ్చుకున్నది కేవలం 0.42 మిలియన్ డాలర్ల విలువైన సరుకులు మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఇండియా చేసే బిజినెస్‌లో ఇది కేవలం 0.1 శాతం మాత్రమే.ఈ బిజినెస్ విలువ తక్కువే అయినా పాకిస్తాన్‌లోని కొన్ని కంపెనీలు మాత్రం ఇండియాకు చేసే ఎగుమతుల మీదనే బతుకుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహాల మిశ్రమాలు, మినరల్ ఫ్యూయల్స్, నూనె పదార్థాలు, కొన్ని రకాల పిండి పదార్థాలు, గమ్, ఎంజైమ్స్, రంగులు, మసాలా దినుసులు లాంటివి మనం తెచ్చుకునే వాటిలో ఉన్నాయి. ఇప్పుడు ఇండియా వాటిని కూడా బంద్ చేయడంతో పాక్‌లో ఆ బిజినెస్‌లు మూతపడే ప్రమాదం ఉంది. ఇంకోవైపు, పాకిస్తాన్ జెండా ఉన్న ఓడలు ఇండియా పోర్టుల్లోకి రావడానికి కూడా మన గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వలేదు. ఈ రూల్ కూడా ఇప్పుడే అమల్లోకి వస్తుందని చెప్పారు. అంతేకాదు, ఇండియా ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని తేల్చి చెప్పారు. అంటే ఇక మీదట సముద్రం ద్వారా కూడా వాళ్లకి మనకి ఎలాంటి సంబంధం ఉండదు.

# గండం గట్టెక్కింది శ్రీవారి సన్నిధిలో విజయసాయిరెడ్డి



**తిరుమల:**వైసీపీ మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయాన్ని సతీసమేతంగా శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సాయిరెడ్డి దేవుడికి తలనీలాలు సమర్పించారు. ఆకస్మాత్తుగా రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన సాయిరెడ్డి ప్రస్తుతం లిక్కర్ స్కాంలో నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ పోలీసులు నిందితులను వరుసగా అరెస్టు చేస్తుండగా, సాయిరెడ్డి విషయంలో ప్రస్తుతం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఆయన శ్రీవారిని దర్శించుకోవడం చర్చనీయాం శమవుతోంది.ఆపద మొక్కులు వాడని శ్రీవారిపై భక్తులకు నమ్మకం. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తనను గండం నుంచి గట్టెక్కించాలని మాజీ ఎంపీ కూడా మొక్కులు చెల్లించుకున్నారా? అనే చర్చ జరుగుతోంది. ఎన్నడూ లేనట్లు సాయిరెడ్డి ఆకస్మాత్తుగా శ్రీవారిని దర్శించుకోవడం, తలనీలాలు సమర్పించడం గమనార్హం. లిక్కర్ స్కాంలో 5వ నిందితుడిగా సాయిరెడ్డిని పోలీసులు గుర్తించారు. అయితే విచారణలో తాను పూర్తిగా పోలీసులకు సహకరిస్తానని సాయిరెడ్డి చెబుతుండటంతో ఆయన అరెస్టు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు.ప్రస్తుతం లిక్కర్ స్కాంలో ఏ1 కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో సహా పలువురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో కీలక నిందితుడిగా పోలీసులు అనుమానిస్తున్న రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం ముందస్తు బెయిల్ పై ఉన్నారు. మిగితా నిందితుల అరెస్టుకు సిట్ వేగంగా కదుపుతుండగా, సాయిరెడ్డి కనీసం ముందస్తు బెయిలుకు కూడా దరఖాస్తు చేయలేదు. ఈ పరిస్థితుల్లో సిట్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తి రేపుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో సాయిరెడ్డి తిరుమల రావడం చర్చనీయాంశమవుతోంది. రాజకీయాలకు బైబై చెప్పిన సాయిరెడ్డి మళ్లీ రాజకీయాల్లోకి వస్తారని కొద్దిరోజులుగా ప్రచారం జరిగింది. ఆయన బీజేపీ తరఫున రాజ్యసభకు వెళతారని కూడా చర్చ నడిచింది. అయితే ఆయన స్థానంలో అనూహ్యంగా బీజేపీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా సత్యనారాయణను ఎంపిక చేశారు. దీంతో విజయసాయిరెడ్డి భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇక ఈ రోజు తిరుమలలో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంది. మొత్తం 74 వేల 344 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# 'ఆత్మాహుతికి బాంబు ఇవ్వండి.. పాకిస్థాన్ వెళ్తా'

**: సంచలనంగా మంత్రి వ్యాఖ్యలు**



**జమ్మూకాశ్మీర్:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన హృదయ విదారక ఉగ్రదాడితో భారత్-పాకిస్తాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా బలంగా వస్తున్నాయి. ఈ క్రమంలో కర్ణాటక మంత్రి బీజెడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ చేసిన కొన్ని తీవ్రమైన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాక్‌పై పోరాటానికి ఆత్మాహుతి బాంబు ఇస్తే తాను సిద్ధంగా ఉన్నానంటూ ఆయన సంచలన ప్రకటన చేశారు."పాకిస్తాన్ ఎప్పటికీ భారతదేశానికి శత్రుదేశమే. ఆ దేశంతో మనకు ఎలాంటి సంబంధాలు భవిష్యత్ లో కూడా ఉండకూడదు. ప్రధానమంత్రి మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా గనుక అంగీకరిస్తే, ఆ దేశంపై యుద్ధం చేసేందుకు నేను రెడీ. ఆత్మాహుతి దాడి కోసం నాకు ఒక బాంబు ఇవ్వండి" అంటూ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ అన్నారు. అంతకుముందు కూడా ఆయన పహల్గాం దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత హేయమైన చర్య అని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరా డటానికి మనమందరం ఏకం కావాలని ఆయన పిలుపుని చ్చారు.ఇది ఇలా ఉంటే పాక్ భూభాగంపై భారత్ జరిపిన సర్జికల్ స్ట్రైక్స్‌పై కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జీత్ సింగ్ చన్నీ అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ దాడులకు సంబంధించిన ఆధారాలు చూపించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. దీనిపై ఢిల్లీ మంత్రి మజీంద్ సింగ్ సిర్సా తీవ్రంగా స్పందించారు. "మన వైమానిక దళం, సైన్యం కెపాసిటీని కాంగ్రెస్ నాయకులు తక్కువగా అంచనా వేస్తున్నారు. ఆ పార్టీ నాయకులు, గాంధీ కుటుంబం ఆలోచనా విధానం ఏమిటో అర్థమవుతోంది. సర్జి కల్ స్ట్రైక్స్‌పై ఆధారాలు కావాలంటే వారంతా పాకిస్తాన్‌కు వెళ్లి స్వయంగా పరిశీలించుకోవచ్చు" అని ఆయన ఘాటుగా బదులు ఇచ్చారు. బీజేపీ నుంచి విమర్శలు రావడంతో చ రణ్‌జీత్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. తాను ఆధా రా లు అడగలేదని వివరణ ఇచ్చారు.జమ్మూ కాశ్మీర్‌లోని ఉరి సెక్టార్‌లో ఆర్మీ బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్‌పై 2016 సెప్టెంబరులో ఉగ్రవాదులు దాడి చేశారు. ఆ ఘటనలో 19 మంది మన జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా అదే నెలలో భారత సైన్యం లైన్ ఆఫ్ కంట్రోల్ దాటి పీఓకేలోని టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్లపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. ఉగ్రవాదులు భారత్‌పై దాడి చేసేందుకు కుట్ర చేస్తున్నట్లు సమాచారం ప్రకటించింది.

# దూసుకెళ్లిన పసిడి ధరలు తగ్గుతున్నాయి ఎందుకు




**హైదరాబాద్:** పది గ్రాముల బంగారం రూ.లక్ష అయ్యే రోజు వస్తుందా? వస్తే అదెప్పుడు? అన్న ప్రశ్నలకు ఎవరూ సూటిగా సమాధానం చెప్పలేని వేళ.. అనూహ్య రీతిలో వారాల వ్యవధిలో సరికొత్త గరిష్టాలకు దూసుకెళ్లటం.. అనూహ్యంగా రూ.లక్ష మార్క్ ను దాటేసిన వైనం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఇప్పట్లో రూ.లక్ష మార్కును దాటేయటం అంత తేలికైన విషయం కాదన్న అంచనాలు తప్పు అన్నది తేలిపోయింది. ఇదంతా ఒక ఎత్తు అయితే.. నాలుగైదు రోజులుగా.. ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన బంగారం ధరలు.. ఇప్పుడు వెనకంజ వేయటమే కాదు.. అనూహ్య రీతిలో తగ్గుతున్న వైనం ఆసక్తికరంగా మారింది.ఎందుకిలా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,510కు పడిపోయింది. అంటే.. మొన్నటి రికార్డు ధరలతో తాజా ధరల వ్యత్యాసం పది గ్రాములకు రూ.7వేలు కావటం గమనార్హం. మన వద్దే కాదు.. గ్లోబల్ ట్రెండ్ కూడా బంగారం నేల చూపులు చూస్తోంది. గత వారం గ్లోబల్ మార్కెట్ లో ఔన్స్ బంగారం 3500.05 డాలర్లుగా ఉంటే.. గురువారం ఒక్క రోజులో 2.2 శాతం తగ్గి.. 3216.14 డాలర్ల వద్ద ముగిసింది.ఈ ధరల్ని చూస్తే.. గత వారానికి ఇప్పటికి తేడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందని చెప్పాలి. ఇంతకూ ఇంతలోనే బంగారం ధరలు తగ్గటానికి కారణాలేంటి? అన్న ప్రశ్నకు సమాధానాల్ని వెతికితే..- ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గగటంతో సురక్షిత ఆస్తులకు డిమాండ్ పెరుగుతుండటం- దక్షిణ కొరియా.. జపాన్.. భారత దేశంతో వాణిజ్య ఒప్పందాల గురించి ట్రంప్ సానుకూల సూచనలు చేయటం- చైనా ఒప్పందం మీదా ట్రంప్ సానుకూల వ్యాఖ్యలుమొన్నటి వాణిజ్య ఉద్రిక్తతల వేళ.. బంగారానికి మించిన మదుపు ఉండదన్నట్లుగా వాణిజ్య వర్గాలు స్పందించాయి. దీంతో.. పసిడి ధర భగ్గుమంది. అయితే.. వణికించే అమెరికా సుంకాల్ని నివారించేందుకు వీలుగా పలు దేశాలు చాలా మంచి ఆఫర్లను అందించినట్లుగా అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ వ్యాఖ్యానించారు. అయితే.. ఈ రేసులో భారత్ ముందు ఉండటం.. ఈ తరహా ఒప్పందాన్ని కుదుర్చుకున్న మొదటి దేశంగా నిలవటం గమనార్హం. తాజా పరిణామాల నేపథ్యంలో రానున్న రోజుల్లో బంగారం ధర తగ్గేందుకు వీలుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే.. ఈ అంచనా మార్కెట్ వర్గాలకు చెందిందే అన్న విషయాన్ని మరవొద్దు. ఈ అంచనాలు ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకునే మారుతుంటాయి.

# గ్యాంగ్ స్టర్ గా మారిన ప్రభుత్వ ఉద్యోగి బెంగళూరులో దారుణం





**బెంగళూరు:** దేశ ఆర్థిక రాజధానుల్లో ఒకటిగా వెలుగొందుతున్న బెంగళూరు నగరం, నేడు ప్రజా భద్రత.. పాలనపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్న ఒక భయంకరమైన సంఘటనతో ఉలిక్కిపడింది. బృహత్ బెంగళూరు మహానగర పాలికె వంటి కీలక ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఏకంగా ఒక గ్యాంగ్‌స్టర్‌తో చేతులు కలిపి, ఒక సామాన్య పౌరుడి ఇంట్లో చొరబడి, దారుణమైన హత్యాయత్నానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చిన ఆరోపణలు నగర పౌరులను దిగ్భ్రాంతికి గురి చేశాయి.అవల్లహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కురుడసొన్నెహళ్లి గ్రామంలో ఈ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మహదేవపుర %దీదీపీ% జోన్‌లో విధులు నిర్వహిస్తున్న శృతి అనే మహిళా ఉద్యోగి, స్థానికంగా రౌడీ షీటర్‌గా పేరున్న లాంగు మచ్చు డోనా నేతృత్వంలోని ఓ ముఠాతో కలిసి ఈ నేరానికి పాల్పడినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత కొంతకాలంగా బాధితుడు ప్రభు.. దాడికి పాల్పడిన వ్యక్తుల మధ్య నడుస్తున్న ఆస్తి వివాదమే ఈ దాడికి ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.- రాత్రి వేళ దారుణం: ఇంట్లో చొరబడి దాడివివరాల్లోకి వెళితే, సంఘటన జరిగిన రాత్రి, శృతి , లాంగు మచ్చు డోనా గ్యాంగ్‌తో కలిసి ప్రభు ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డారు. ఆస్తి వివాద నేపథ్యంలో వచ్చిన ఈ దాడి తీవ్రంగా ఉంది. దుండగుల దాడిలో ప్రభు తీవ్రంగా గాయపడ్డారు. కేవలం శారీరక గాయాలే కాకుండా, తన ఇంట్లోకి దుండగులు చొరబడి దాడి చేయడం వల్ల ఆయన మానసికంగా కూడా తీవ్రంగా కృంగిపోయినట్లు బాధితుడి సన్నిహితులు తెలిపారు. తన స్వంత ఇంటిలోనే ఒక సామాన్య పౌరుడికి భద్రత కరువైందనే వాస్తవం ఈ ఘటన ద్వారా మరోసారి బట్టబయలయ్యింది.- ప్రభుత్వ ఉద్యోగి పాత్రపై తీవ్ర విమర్శలుఈ మొత్తం వ్యవహారంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే, ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వ సంస్థ పనిచేస్తున్న ఉద్యోగి స్వయంగా ఇలాంటి తీవ్రమైన నేరంలో పాలుపం చుకోవడం. ఇది కేవలం వ్యక్తిగత నేరం మాత్రమే కాదు, ప్రభుత్వ వ్యవస్థలలోకి నేర ప్రవృత్తి ఎలా చొచ్చుకుపోతోందో, అధికారిక హోదాను దుర్వినియోగం చేయడానికి కొందరు ఎంతమాత్రం వెనుకాడటం లేదో తెలియజేస్తుంది. ప్రజలకు సేవ చేయాల్సిన సంస్థలో పనిచేసే ఉద్యోగి గ్యాంగ్‌స్టర్లతో కలిసి దాడికి తెగబడటం సంస్థాగత సమగ్రతను తీవ్రంగా దెబ్బతీసింది.పర్యవసానాల భయం లేకుండా నేరస్థులు ఎంత నిర్లజ్జగా వ్యవహరిస్తున్నారో, రాజకీయ లేదా అధికారిక పలుకుబడి కలిగిన వ్యక్తుల అండతో స్థానిక గూండాలు ఎంతగా రెచ్చిపోతున్నారో కూడా ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థలలోనే కొందరు వ్యక్తులు నేరాలకు పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా మద్దతు ఇస్తున్నారనే అనుమానాలకు ఈ ఘటన బలాన్నిస్తుంది.- పోలీసుల పనితీరుపై ప్రశ్నలుఇంతటి దారుణం జరుగుతున్న సమయంలో స్థానిక పోలీసుల పనితీరుపై కూడా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఒక మున్సిపల్ ఉద్యోగి , రౌడీషీటర్ కలిసి ఒక పౌరుడిపై దాడికి పాల్పడుతున్నప్పుడు, పోలీసులు ఎందుకు సత్వరంగా స్పందించలేకపోయారు. ఈ ఘటనను ఎందుకు ముందుగానే నిలువరించలేకపోయారని ప్రజల నుండి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. స్థానిక పోలీసులు ఇలాంటి సంఘటనలను అడ్డుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.- దిగజారుతున్న శాంతిబ ద్రతలు: తక్షణ చర్యలు అవసరంఈ సంఘటన బెంగళూరు నగరంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంత దిగజారిపోయిందో తెలియజేస్తుంది. రాత్రి వేళల్లో సరైన పెట్రోలింగ్ లేకపోవడం, స్థానిక గూండాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా తమ కార్యకలాపాలు సాగించడం, నేరాలు చేసినా శిక్ష పడదనే ఒక సాధారణ వాతావరణం నేరాల సంఖ్య పెరగడానికి కారణ మవుతోంది.ప్రభుత్వ ఉద్యోగి శృతి, గ్యాంగ్‌స్టర్ లాంగు మచ్చు డోనా ఈ దాడిలో పాల్గొన్న ఇతర ముఠా సభ్యుల ందరిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ఏపీలో కూటమి ప్రభుత్వం కలసి విశాఖకు అద్భుత వరాన్ని ఇచ్చాయి



**విశాఖ:** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో కూటమి ప్రభుత్వం కలసి విశాఖకు అద్భుత వరాన్ని ఇచ్చాయి. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరు గడించిన వైజాగ్ లో ఎన్నో పరిశ్రమలు సంస్థలు ఉన్నాయి. ఇక కొత్తగా రావాల్సినవి కూడా వస్తున్నాయి. ఇప్పటికే విశాఖ సాగర తీరం వద్ద లులూ మార్ట్ వచ్చింది. ఇపుడు మరో మాల్ కి ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి వేదికగా శ్రీకారం చుట్టారు. యూనిటీ మాల్ గా దానిని విశాఖలో నిర్మిస్తున్నారువిశాఖలో బీచ్ రోడ్డులో రుషికొండకు కిలోమీటర్ దూరంలో మధురవాడ కొండ వాలు ప్రాంతంలో ఈ యూనిటీ మాల్ ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అయిదు ఎకరాల భూమిని కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం 172 కోట్లను 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్ట్ కోసం మంజూరు చేస్తోంది. దాంతో విశాఖలో మరో అద్భుతమైన ప్రాజెక్ట్ రూపుది ద్దుకోనుంది ఇక ఈ ప్రాజెక్ట్ లో అనేక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి.దీనిని జీ ప్లస్ 4 గా నిర్మించనున్నారు. ఇందులో మొదటి రెండు అంతస్తులలో ఏకంగా అరవై నుంచి అరవై అయిదు దాకా షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో ఆయా ప్రాంతాలకు ఉన్న భౌగోళిక గుర్తింపు కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉత్పత్తుల అమ్మకాలను ఈ షాపులలో చేయనున్నారు.ఇక మూడవ అంతస్తుని టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దనున్నారు. ఇక్కడ నుంచి చూస్తే కనుక ఎదురుగా సముద్రం కనిపిస్తుంది. అలా సీ వ్యూని ఏర్పాటు చేయనున్నారు . దాంతో విశాఖకు వచ్చే పర్యాటకులకు ఇది మరో కొత్త టూరిజం స్పాట్ గా ఉండబోతోంది.ఆ మీదట నాలుగవ అంతస్తులో కన్వెన్షన్ హాల్, రెండు మినీ థియేటర్లని ఏర్పాటు చేయనున్నారు . అలాగే రిటైల్ స్టోర్లు, ఫుడ్ అండ్ బెవరేజ్ ఔట్‌లెట్లు, వినోద సదుపాయాలు, ఫిట్‌నెస్ సెంటర్లు, బ్యాంకు శాఖలు, ఫర్నిచర్ స్టోర్లు ఇలా ఈనాటి జనరేషన్ కి ఏమి కావాలో అన్నీ అక్కడ ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా ఈ యూనిటీ మాల్ ని తీర్చిదిద్దనున్నారు. ఈ మాల్ పైన వచ్చే ఆదాయం ఆధారంగా కేంద్రం ఇచ్చిన రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా తీర్చేసి దానిని విశాఖకు శాశ్వత ఆస్తిగా మార్చనుంది.ఈ యూనిటీ మాల్ కి సంబంధించిన టెండర్ల ప్రక్రియ సైతం పూర్తయింది. 2026 మార్చి నాటికి యూనిటీ మాల్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. దీంతో సిటీ ఆఫ్ డెసిటీకి ఇది మరో కలికితురాయి గా నిలవనుంది.

# పిడుగులతో భారీ వర్షాలు ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒక వైపు వడగాల్పుల తో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అదే సమయంలో వర్షాలు కురుస్తున్నాయి. ఈ సమయంలో వాతావరణ శాఖ బిగ్ అప్డేట్ ఇచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇదే సమయంలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరగనుంది. దీంతో, పలు జిల్లాలకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.ద్రోణి ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర-దక్షిణ ద్రోణి ఇప్పుడు ఆగ్నేయ రాజస్థాన్, పొరుగు ప్రాంతాలపై నున్న ఉపరితల ఆవర్తనం నుండి గుజరాత్, మహారాష్ట్ర, అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ, నైరుతి గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతా వరణం శాఖ పేర్కొంది. ఈ ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది.ఈ జిల్లాల్లో పిడుగులతోపాటు గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అలర్ట్ జారీ చేసింది. ఇటు, తెలంగాణలో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఏడు ఉమ్మడి జిల్లాల్లో 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ద్రోణి కారణంగా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. దీంతో, ఉదయం వేళ వేడి తీవ్రత.. సాయంత్రం సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఫలితంగా శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల వెల్లడించింది.

## మరో రెండ్రోజుల్లో స్కైప్ శాశ్వతంగా మూత




**హైదరాబాద్:** ఒకప్పుడు వీడియో కాలింగ్ అనగానే ఠక్కున గుర్తుకు వచ్చే పేరు స్కైప్. కానీ, మరో రెండు రోజుల్లో ఈ ఉచిత వీడియో కాల్ వేదిక చరిత్ర పుటల్లో కలిసిపోనుంది. కరోనా సమయంలో బాగా ఉపయోగపడినా ఆ తర్వాత జూమ్, గూగుల్ మీటింగ్స్, వాట్సాప్ వంటి పోటీ దారుల రాకతో స్కైప్ క్రమంగా వినియోగదారులను కోల్పో యింది. దీంతో మైక్రోసాఫ్ట్ ఈ వేదికను పూర్తిగా మూసివేయాలంటూ నిర్ణయించుకుంది. మే 5, 2025 నుంచి స్కైప్ సేవలు నిలిచిపోనున్నాయి.22 ఏళ్ల ప్రస్థానం ముగిసినట్టేస్కైప్ గత 22 ఏళ్లుగా మార్కెట్‌లో ఉన్నప్పటికీ ఇప్పుడు తగినంత మంది వినియోగదారుల ఆదరణ లేకపోవడంతో స్కైప్ మూతపడే స్థితికి చేరుకుంది. మెసేజింగ్ , వీడియో కాల్స్‌తో సహా అన్ని కమ్యూనికేషన్ వేదికలను ఒకే చోటకి చేర్చాలనే లక్ష్యంతో మైక్రోసాఫ్ట్ తమ వినియోగదారులను టీమ్స్‌కు మారాలని విజ్ఞప్తి చేసింది.టీమ్స్‌లోకి మారడం సులభంమైక్రోసాఫ్ట్ స్కైప్ వినియోగదారులు టీమ్స్‌కు మారడానికి చాలా నెలల సమయం ఇచ్చింది. అంతేకాదు, స్కైప్ ఐడీతోనే టీమ్స్‌లోకి లాగిన్ కావచ్చని చెప్పి.. మారే ప్రక్రియను సులభతరం చేసింది. స్కైప్‌లోని చాట్ హిస్టరీ, కాంటాక్ట్‌లను కూడా టీమ్స్ లోకి బదిలీ చేస్తామని హామీ ఇచ్చింది.పెయిడ్ సర్వీసులు బంద్‌స్కైప్ క్రెడిట్, స్కైప్ కాలింగ్ వంటి వివిధ ప్రోగ్రామ్‌ల కింద ఉన్న అన్ని పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌లను మైక్రోసాఫ్ట్ నిలిపివేసింది. వినియోగదారులు తమ సబ్‌స్క్రిప్షన్ గడువును పూర్తి చేసుకోవాలని, ఆ తర్వాత అన్ని పెయిడ్ సర్వీసులను నిలిపేస్తున్నట్లు తెలియజేసింది.టీమ్స్ మరింత అడ్వాన్స్‌డ్‌స్కైప్ కంటే మెరుగ్గా పనిచేస్తున్న అనేక ఇతర వేదికలు ఉన్నప్పటికీ అధునాతనమైనదని చేసింది.

## మేనత్తను దోచేసి.. పోలీసులకు అడ్డంగా బుక్




**కర్ణాటక :** ఊహకు అందని రీతిలో జరుగుతున్న నేరాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది కర్ణాటక రాష్ట్రం. గతంలో నేరాలతో ముడి పడిన ఉదంతాలు తక్కువగా ఉండేవి. ఇటీవల కాలంలో సంచలన నేరాలు కర్ణాటక రాష్ట్రంలో తరచూ జరుగుతు న్నాయి. తాజాగా అలాంటి ఉదంతమే ఒకటి చోటు చేసుకుంది. పెద్ద వయస్కురాలైన మేనత్తకు సాయం చేస్తున్నట్లు నటించి..ఆమెను దోచేసిన షాకింగ్ వైనం వెలుగు చూసింది. అతగాడి పాడు పనిని పోలీసులు గుర్తించటంతో అందరూ అవాక్కు అయిన పరిస్థితి.కర్నాటకలోని అంజుటగి గ్రామానికి చెందిన 70 ఏళ్ల నింబవ్వ అనే పెద్ద వయస్కురాలికి నింగప్ప అనే మేనల్లుడు ఉన్నాడు. బంధువుల ఇంటికి బైక్ మీద తీసుకెళ్లిన ఇతగాడు.. తిరిగి వచ్చే వేళలో బండిలో పెట్రోల్ అయిపోయిందని.. దగ్గర్లో ఉన్న పెట్రోల్ బంకు వద్దకు వెళ్లి తీసుకొస్తానని చెప్పి రోడ్డు పక్కన బైక్ ఆపేశాడు. మేనత్తను అక్కడే ఉండమన్నాడు.పెట్రోల్ సీసా తీసుకొని వెళ్లిన అతడు.. కొద్దిదూరం వెళ్లిన తర్వాత తనతో తెచ్చుకున్న దుస్తుల్ని మార్చేసుకొని.. ముఖానికి రుమాలు కట్టుకొని.. మళ్లీ వెనక్కి వచ్చాడు. మేనత్తను కత్తితో బెదిరించి.. కంట్లో కారం జల్లి ఆమె నగల్ని దోచుకున్నాడు. కాసేపటికి ఏమీ ఎరగనట్లుగా తిరిగి వచ్చాడు. దొంగతనం గురించి తెలుసుకున్నట్లుగా నటించి..ఆమెను తీసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇచ్చాడు.ఈ క్రమంలో పోలీసులకు అనుమానం వచ్చి అతడ్ని ప్రశ్నించగా.. సంబంధం లేని సమాధానాలు ఇవ్వటంతో అతగాడిని తమదైన శైలిలో విచారించారు. దెబ్బకు తాను చేసిన పాడు పనిని అంగీకరించాడు. దీంతో.. నింబవ్వతో సహా అందరూ షాక్ కు గురైన పరిస్థితి. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

## 25 ఏళ్ల వరకు నో డ్రైవింగ్ లైసెన్స్ మైనర్లు దొరికారంటే జరిగేది ఇదే



**హైదరాబాద్:** భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడం చట్టవిరుద్ధం. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు ఏడాది పాటు లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా, జైలు శిక్ష కూడా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు.1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం,18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారు వాహనం నడపడం కరెక్ట్ కాదు. మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనం రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధికారులు ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయింది



**మహబూబ్‌నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇవాళ(శనివారం) మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు.మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమిటెషన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## ఇళ్లు అద్దెకు కావాలంటూ వచ్చి..ఏం చేశారంటే




**హైదరాబాద్, మే 3:** నగరంలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఎప్పుడూ ఒకేలా కాకుండా దొంగతనం చేయడంలో కూడా రూటు మారుస్తున్నారు దుండగులు. సాధా రణంగా ఇంట్లో ఎవరూ లేనిది చూసు కుని, రాత్రి సమయాల్లో దొంగలు దొంగతనానికి పాల్పడుతుంటారు. బ్యాంకుల్లో, ఏటీఎంలలో, ఒంటరిగా ఉన్న వ్యక్తుల ఇళ్లలో దొంగతనం చేస్తుంటారు. ఎప్పుడూ ఒకే ఫార్మాట్‌లో కాకుండా వెరైటీగా దొంగతనం చేయాలని భావించారు సదరు దుండగులు. ఇందు కోసం పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. అనుకున్నదే తడువుగా తమ ప్లాన్‌ను అమలు చేశారు కూడా. ఇంతకీ దొంగలు ఏ రకంగా దొంగతనానికి పాల్పడ్డారో ఇప్పుడు చూద్దాం.సికింద్రాబాద్‌లో ఒంటరిగా ఉన్న మహిళ నుంచి భారీగా బంగారాన్ని అపహరించారు దుండగులు. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే దొంగలు దర్జాగా వచ్చి మరీ దొంగతనం చేశారు. వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పార్సిగుట్టలో పి.పారిజాత అనే మహిళ ఒంటరిగా జీవిస్తోంది. తాను ఉంటున్న ఇంట్లో మరో పోర్షన్ అద్దెకు ఇవ్వాలని భావించిన మహిళ టూలెట్ బోర్డు పెట్టింది. ఇదే ఆమె పాలిట శాపంగా మారినట్లైంది. ఇంట్లో ఉన్న మహిళ దగ్గరకు ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చారు. మహిళ ముందు అమాయకంగా నటించిన ఇద్దరు యువకులు తమకు ఇళ్లు అద్దెకు కావాలని అడిగారు. అలాగే ఇళ్లు చూస్తామంటూ ఆమెను నమ్మించి లోపలకు వచ్చారు. అప్పుడే వాళ్ల అసలు రూపాన్ని మహిళకు చూపించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## గొర్రెల స్కామ్ కేసు నిందితుడు మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ సోదాలు



**గచ్చిబౌలి:**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగదు బదిలీలకు సంబంధించిన సమా చారాన్ని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. గొర్రెల కుంభకోణంపై 2023 డిసెంబరులో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసిన తర్వాత.. కుమారుడు ఇక్రముద్దీన్‌తో కలిసి మొయినుద్దీన్ దుబాయ్ పారిపోయాడు. తొలుత 2.10కోట్ల అక్రమాలు జరిగాయంటూ కేసు నమోదు కాగా.. తదుపరి విచారణలో ఇది రూ.700 కోట్ల కుంభకోణమని అధికారులు తేల్చారు.అప్పట్లోనే వారిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా.. దుబాయ్ నుంచి మొయినుద్దీన్‌ను రప్పించడానికి ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు సెర్చ్ వారెంట్‌తో కోకాపేటలో ఉన్న మొయినుద్దీన్ ఇంటికి వెళ్లగా.. ఆయన భార్య అభ్యంతరం వ్యక్తం చేశారు. చివరకు సెర్చ్ వారెంట్ చూపిన తర్వాత ఏసీబీ అధికారులను ఆమె అనుమతించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మొయినుద్దీన్ భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని



**బాగల్కోట్:**తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూ సింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది.వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది.ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కార్వార్‌లో భారత నౌకాదళం గర్జన..



**కర్ణాటక :**భారత్ పాక్ కు తన శక్తిని అన్ని విధాలుగా చాటి చెప్పందుకు రెడీ అయింది. ఇప్పటికే భూమిపై, ఉపరితలంలో తన సత్తా ఏంటో రుచి చూపించిన భారత్, ఇప్పుడు సముద్రంలోనూ పాక్‌కు తన బలమెంతో చూపించబోతోంది. భారత నౌకాదళం మే 7, 2025న కర్ణాటకలోని కార్వార్ తీరం నుంచి అరేబియా సముద్రంలో భారీ క్షిపణి ప్రయోగాన్ని నిర్వహించనుంది. ఈ విన్యాసం ఉదయం 8:30 నుంచి సాయంత్రం 6:30 వరకు కార్వార్ నుంచి దాదాపు 390 కిలోమీటర్ల దూరంలో సముద్రంలో జరగనుంది. దీని కోసం నౌకాదళం 'నోటీస్ టు ఎయిర్‌మెన్' కూడా జారీ చేసింది.ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రదాడి తర్వాత భారతదేశం తన భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేసింది. ఈ క్షిపణి ప్రయోగం కేవలం సాధారణ శిక్షణలో భాగం మాత్రమే కాదు.. పాకిస్తాన్‌కు ఒక క్లియర్ కట్ హెచ్చరిక కూడా. భారత్ ఇప్పుడు అన్ని రంగాల్లోనూ రెడీగా ఉందని.. అది భూమి కావచ్చు లేదా సముద్రం కావచ్చు, ఎక్కడైనా తమను ఎదుర్కోవడానికి తాము సై అంటున్నామని చెబుతోంది.

## అదే ఫెయిల్యూర్ ఫార్ములా వైసీపీ పరిస్థితి మారదా



**నరసారావుపేట:**గత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవానికి ఎన్నో కారణాలు ఉన్నాయని చెబుతారు. అయితే ప్రధానంగా అసెంబ్లీ ఇన్ చార్జులు, ఎమ్మె ల్యేలను వేరే నియోజకవర్గాలకు మార్చడ˘మే ఎన్నికల్లో బొక్కా బోర్లా పడిందని ఎక్కువగా నమ్ము తారు. ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జిలపై ప్రజా వ్యతిరేకత అధిగమిం చేందుకు అప్పట్లో ఎ˘సీపీ మార్పు మంత్రం జపించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం కొందరు ఎమ్మెల్యేలను మార్చకపోవడమే అనే విశ్లేషించారు. దీంతో అప్పటి అధికార పక్షం వైసీపీ ముందుగా అప్రమత్తమైంది. ప్రజావ్యతిరేకత అంటూ తొలుత 11 మందితో ప్రారంభించిన మార్పు.. దాదాపు 80 నియోజకవర్గాల్లో సమూలంగా ప్రక్షాళించింది. దీంతో పార్టీ క్యాడరు, నియోజకవర్గ పరిస్థితులు కూడా తెలియకుండానే చాలా మంది ఎమ్మెల్యేలుగా పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ కారణంగానే ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయి కేవలం 11 స్థానాలకు పరిమితమవ్వాల్సివచ్చిందని ఇప్పటికీ చెబుతుంటారు.వైసీపీని తీవ్రంగా దెబ్బతీసిన మార్పు ఫార్ములాపై ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికీ పాఠం నేర్చుకోలేదని తాజా వ్యవహారాలు నిరూపిస్తున్నాయని అంటున్నారు. మార్పు మార్పు అంటూ ఎన్నికల ముందు ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి.. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు.. పార్లమెంటు స్థానానికి సంబంధమే లేని అభ్యర్థులను ఎంపీలుగా, ఆ నియోజకవర్గానికి సంబంధమే లేని వారిని ఎమ్మెల్యేలుగా పోటీకి పెట్టడంతో తీవ్ర నష్టం జరిగిందని అంటున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి అనిల్ ను మూడు జిల్లాలు దాటించి పల్నాడులోని నరసారావుపేట ఎంపీగా పోటీ చేయించడం,చెబుతారు.

## సింధు నదిపై భారత్ డ్యామ్ కడితే కూల్చేస్తాం పాక్



**న్యూఢిల్లీ:**సింధు నదిపై భారత్ డ్యామ్ నిర్మించేందుకు ప్రయత్నిస్తే, ఎలాంటి కట్టడాలనైనా ధ్వంసం చేస్తామని పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను రెచ్చగొట్టేలా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను మరింత పెంచేవిగా ఉన్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఖవాజా ఆసిఫ్ ఈ విధంగా స్పందించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ నదిపై డ్యామ్ కడితే పాకిస్తాన్ చర్యలు ఎలా ఉంటాయని ప్రశ్నించగా "ఒకవేళ భారత్ ఆ పని చేస్తే ఎలాంటి కట్టడాలనైనా పాక్ ధ్వంసం చేస్తుంది" అని ఆయన బదులిచ్చారు. ఇండియా దాడికి పాల్పడితే అందుకు రెట్టింపు స్థాయిలో బదులిస్తామని ఇటీవల ఆసిఫ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ నందు జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ నుండి రెచ్చగొట్టే వ్యాఖ్యలు వస్తున్నాయి. సింధు జలాల ఒప్పందం ప్రకారం.. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు పూర్తి హక్కులు ఉండగా, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్తాన్‌కు ఎక్కువ హక్కులు ఉన్నాయి. అయితే, పశ్చిమ నదులపై పరిమితంగా జలవిద్యుత్ ప్రాజెక్టులను నిర్మించుకునే హక్కు భారత్‌కు ఉంది.సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంపై పాకిస్తాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. నీటిని ఆపడం లేదా మళ్లించడం అనేది యుద్ధ చర్యగా భావిస్తామని పాకిస్తాన్ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య వైరాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. సింధు నదిపై డ్యామ్‌ల నిర్మాణం అనేది ఆర్థికంగా, పర్యావరణపరంగా పెద్ద సవాలుతో కూడుకున్నది. ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలతో నీటి ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకోవడం భారత్‌కు సాధ్యం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ, భారత్ సింధు జలాల ఒప్పందంలోని తన హక్కులను పూర్తిగా వినియోగించుకోవాలని, పశ్చిమ నదులపై అనుమతించబడిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని యోచిస్తున్నట్లు సంకేతాలు వస్తున్నాయి.మొత్తంగా, పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను, ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ పరిస్థితి సింధు నది జలాల భాగస్వామ్యంపై భవిష్యత్తులో చూడాలి.

## ఏపీలో సీనియర్ సిటిజన్ కార్డులు వృద్ధులకు వరమిచ్చిన కేంద్రం

సీనియర్ సిటిజన్ కార్డు.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 60 ఏళ్లు నిండిన వృద్ధులు అందరూ దీని గురించే చర్చిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందడం కోసం 60 ఏళ్ళు నిండిన వృద్ధుల కోసం గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డును ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇంతకాలం పెద్దగా ప్రాచుర్యం లేని ఈ కార్డు పైన ఇటీవల కాలంలో వృద్ధుల నుండి దరఖాస్తులు వెల్లువగా మారాయి.సీనియర్ సిటిజన్ కార్డుతో ప్రయోజనాలుఅసలు ఏమిటి సీనియర్ సిటిజన్ కార్డు.. ఈ కార్డు తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఇది వృద్ధులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.
కొన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలు, రాయితీలు పొందడానికి ఉపయోగపడే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డు సీనియర్ సిటిజన్ కార్డు. ఇక ఈ కార్డును పొందడానికి రాష్ట్ర ప్రభుత్వ వెబ్సైట్లో లేదా సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తు ఫారాన్ని పూరించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను దానికి జోడించాలి. ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వయసు ధ్రువీకరణ పత్రం, బ్లడ్ గ్రూప్ తదితర




వివరాలను ఇచ్చి దరఖాస్తును సమర్పించాలి. అప్లై చేసిన తర్వాత దరఖాస్తును పరిశీలించి, దరఖాస్తులో ఉన్న అన్ని వివరాలను వెరిఫై చేసి సీనియర్ సిటిజన్ కార్డును జారీ చేస్తారు. ఈ కార్డుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి.సీనియర్ సిటిజన్ కార్డుతో లాభాలివేసీనియర్ సిటిజన్ కార్డుతో రైల్వే ప్రయాణంలో రాయితీలు పొందొచ్చు. రైళ్లలో ప్రయాణం చేసే 60 ఏళ్లు పైబడిన వారికి రైళ్ళలో రాయితీలు లభిస్తాయి. ఇక కొన్ని బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక పథకాలను అందించి, వారికి రాయితీలను కూడా ప్రకటిస్తాయి. వాటిని కూడా ఉపయోగించుకోవడానికి ఈ కార్డుతో వీలవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక రాయితీలు, సేవలు అందుతాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్డులను డిజిటల్ గా ఇచ్చేందుకు చర్యలుఆరోగ్య మరియు వైద్య సేవలలో రాయితీలకు ఈ కార్డు ఉపయోగపడుతుంది. సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం తీసుకువచ్చే పథకాలు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి. ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్డులను డిజిటల్ గా అందించడానికి చర్యలు చేపట్టారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్తగా సర్వీస్ ని తీసుకువచ్చి ఈ కార్డును పొందేందుకు వీలు కల్పిస్తున్నారు.మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాల్లోనూ ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ సర్వీస్ తో 50 వేలకు పైబడి సీనియర్ సిటిజన్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 85 నుండి 90 శాతం వరకు కార్డులు కూడా అందుకున్నారు.

## తిరుపతి లోకల్స్‌కు అలర్ట్ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ



**తిరుమల:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గురువారం నాడు 57,863 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 31,030 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.04 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 24 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.శ్రీవారి దర్శనం స్థానికుల కోటా టోకెన్లను మే 4వ తేదీ అంటే ఆదివారం జారీ చేయనున్నారు టీటీడీ అధికారులు. ప్రతి నెలా మొదటి మంగళవారం (మే 6వ తేది) స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా మే 4వ తేది ఆదివారం నాడు స్థానిక దర్శన కోటా టోకెన్లను విడుదల చేయనున్నారు.తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో వాటిని అందజేస్తారు. మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన తెల్లవారు జామున 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు.తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానికులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సి ఉంటుంది. స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించాలంటూ టీటీడీ పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.కాగా– స్థానికులు శ్రీవారిని దర్శించుకునే 6వ తేదీ నాడే తిరుమలలో శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ప్రారంభం కానుండటం విశేషం. 6 నుండి 8వ తేదీ వరకు ఈ ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి.మూడు రోజుల పాటు జరుగనున్న ఈ వేడుకల్లో తొలిరోజు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనం, రెండవ రోజు అశ్వవాహనం, చివరి రోజు గరుడ వాహనంపై వేంచేపు చేస్తారు. ఉభయ నాంచారులు ప్రత్యేక పల్లకీల్లో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు.శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా మే 6 నుండి 8వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలకు పురాణ ప్రాశస్త్యం ఉంది. 5,000 సంవత్సరాల కిందట అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు.ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన శ్రీ పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది.ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడు రోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. 1992 నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణవనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఆనవాయితీ.

## ఏటీఎంలో డబ్బులు డ్రా చేస్తున్నారా ఇది తెలుసుకోండి

**హైదరాబాద్, మే 3:** ఏటీఎంలలో డబ్బులు డ్రా చేసే వారినే లక్ష్యంగా చేసుకుని కొత్త రకం మోసానికి తెరలేపారు కొందరు దుండగులు. డబ్బు డ్రా చేసేందుకు వచ్చిన వ్యక్తులకు మాయ మాటలు చెప్పి డబ్బులు రాకుండా చేయడం.. ఆపై వారు వెళ్లిపోగానే ఆ డబ్బును ఈ కేటుగాళ్లు తీసేసుకోవడం చకచకగా జరిగిపోయేవి. ఇలా ఒకటి కాదు రెండు దాదాపు 12 సార్లు ఇదే విధంగా వినియోగదారులను మోసం చేసి డబ్బును కాజేశారు. అయితే తాము డబ్బును విత్ డ్రా చేయన్నప్పటికీ తమ అకౌంట్‌లో నుంచి డబ్బులు కట్ అయినట్లు మెసేజ్‌లు రావడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని పోలీ సులకు తెలపడంతో ఆ దుండగుల భరతం పట్టారు పోలీసులు. ఇంతకు ఏం జరిగిందో ఈ స్టోరీలో చదవండి.బ్యాంకు సెలవు రోజును ఎంచుకుని భద్రతా సిబ్బంది లేని ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా దొంగతనాలకు తెరలేపిన



అంతర్రాష్ట్ర దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటీఎంల వద్ద వీరు ఏ విధంగా దొంగతనం చేశారనే వివరాలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ ఏబీఎన్–ఆంధ్రజ్యోతికి తెలియజేశారు. ఏటీఎంల వద్ద వినియోగదారులను మోసం చేసి డబ్బులు కాజేసిన నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అతిక్ అహ్మద్, మహమ్మద్ దానిష్‌గా గుర్తించారు. వీరు వృత్తిరీత్యా డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యూపీకి చెందిన ఈ ఇద్దరు దుండుగులు ముంబైలో నివాసం ఉంటున్నారని, ముంబైలోనే ఈ తరహా దొంగతనానికి ప్రణాళిక రచించినట్లు ఏసీపీ తెలిపారు.ఈనెల 27న ఆర్డీఏ కార్యాలయం సమీపంలోని ఎస్బీఐ బ్యాంక్ వద్ద ఉన్న ఏటీఎంలో నగదు ఉపసంహరణ కోసం వచ్చే వినియోగదారులను తప్పుదోవ పట్టించి నగదును అపహరించినట్లు తెలిపారు. ఏటీఎంలలో నగదును విత్ డ్రా చేసే సమయంలో డిస్పెన్సర్‌కు టేపు అతికించి డబ్బులు రాకుండా ఇరుక్కుపోయేలా చేశారు దుండగులు. ఇవేమీ తెలియని వినయోగదారులు ఎప్పటి లాగే ఏటీఎంకు వచ్చి డబ్బులు విత్‌డ్రా చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఎంత చేసినా డబ్బులు వెళ్లిపోయారు.

## సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామంలో 'శంకరనేత్రాలయ' కంటి వైద్య శిబిరం

**కొండారెడ్డి పల్లి:**శంకర నేత్రాలయ సంస్థ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన, కొండారెడ్డి పల్లిలో వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఇది తెలంగాణాలో శంకరనేత్రాలయ సంస్థ నిర్వహించిన 20వ కంటి శిబిరం. శంకరనేత్రాలయ అమెరికా అధ్యక్షులు బాలారెడ్డి ఇందుర్తి పటిష్ట నాయకత్వంలో, సీఎం రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణ రెడ్డి ప్రోత్సాహంతో ఎంతో విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుర్తి గణపతి రెడ్డి కూడా కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకరనేత్రాలయ సంస్థకు, ఈ కార్యక్రమంలో సహాయం అందించిన ప్రతి ఒక్కరిని అభినందించారు.ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఈ శిబిరంలో 1888 మంది రోగులను పరీక్షించి 184 మందికి కంటి శుక్ల వ్యాధులు నివారణ శస్త్ర చికిత్సాలు అక్కడికక్కడే, శంకరనేత్రాలయ వారి ప్రత్యేకంగా నిర్మించిన, మొబైల్ ఆపరేషన్ బస్సులలో విజయవంతంగా నిర్వహించారు. ఎనుముల రాజశేఖర్ రెడ్డి, ఎనుముల వేమా రెడ్డి ఎంతో సమర్ధవంతంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించి, ఉచిత భోజన సదుపాయాన్ని కూడా కల్పించారు.ఎంతో విజయవంతంగా జరిగిన ఈ శిబిరానికి మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ గిరీష్ రావు, శంకరనేత్రాలయ అమెరికా కార్యనిర్వాహక వర్గ సభ్యులైన శ్యామ్ అప్పాలి, మూర్తి రేకపల్లి, వంశీ ఏరువరం, శంకరనేత్రాలయ హౌస్టన్ ట్రస్టీ నారాయణ రెడ్డి ఇందుర్తి తమ పూర్తి సహాయ సహకారాలను అందించారు. వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు.అంకితభావంతో పదిరోజుల పాటు జరిగిన ఈ శిబిరాన్ని, పలువురు ప్రముఖులు సందర్శించి, శంకరనేత్రాలయ




సిబ్బందిని అభినందించారు.పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, తెలంగాణా పశుసంవర్ధక శాఖ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ సంఘ అధ్యక్షులు కేవీఎన్ రెడ్డి, తెలంగాణా అకాడమీ అఫ్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) సీఈఓ రాఘవేందర్ సుంకిరెడ్డి, అనూష ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి, ఈ శిబిరాన్ని సందర్శించి, శంకరనేత్రాలయ వారు చేస్తున్న సేవలను కొనియాడారు.కొండారెడ్డి పల్లి, పరిసరప్రాంత గ్రామప్రజలు, శంకరనేత్రాలయ సంస్థ అందించిన సేవలు ఎంతో విలువయినవని, తమ జీవితాలలో సరికొత్త వెలుగు నింపిందంటూ తమ కృతజ్ఞతలు తెలియచేశారు. గతంలో మాచారం, అచంపేట్, డిండిచింతపల్లి, పోల్కంపల్లి, వెల్దండ, ఆమనగల్, నంది వడ్డేమాన్ గ్రామాలలో నిర్వహించిన కాంపుల ద్వారా కూడా ఎంతో మంది లబ్ధి పొందారు. భవిష్యత్తులో మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేసి పేదవారిని ఆదుకోవాలని, ప్రభుత్వపరంగా కూడా శంకరనేత్రాలయ సంస్థ చేస్తున్న ఈ ప్రజాహిత కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి: మే 3**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబెర్ బంగారు సదానందం ఉదయం అనారోగ్యం తో మృతి చెందాగా వారి పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర ఎస్ సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.వారితో మండల బీజేపీ అధ్యక్షులు కొండేటి అనిత సత్యం, గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి: మే 3,** శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నీట్-2025 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట ్లాడుతూ మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయ ంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలి పారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందో బస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు.

ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు

## గుర్రంపోడు మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం ప్రిన్సిపాల్ జి రాగిణి



**గుర్రంపోడు మే 3,**
ఇంటర్మీడియట్ అడ్మిషన్లు తేదీలు ఖరారు. తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్మీ డియట్ అడ్మిషన్లు ప్రారంభం.అప్లికేషన్ తేదీలను న ద్వి ని యో గ ం చే న ు కో వా లి ప్రి న్సి వ ల్ జి.రాగిణి.పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల కొరకు తెలంగాణ మోడల్ స్కూల్ మే 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా సేకరించ బడుతుందని గుర్రంపోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.రాగిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులందరూ ఈ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మే 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లికేషన్లు తీసుకోబడతాయని తెలిపారు.


## వర్ధన్నపేట మండల బిజెపి మండల స్థాయి కమిటీ ఎన్నిక





**వర్ధన్నపేట ప్రతినిధి: మే 3**
సంస్థ గత నిర్మాణంలో భాగంగా పూర్తిస్థాయి మండల కమిటీకి 1:2 నిష్పత్తిలోఎంపిక చేసుకుని జిల్లా కమిటీ కి సమర్పి ంచడం జరిగింది. సంస్థాగత నిర్మాణ జిల్లా ప్రబారి జిల్లా అధ్యక్షులు గంట రవికు మార్ జిల్లా కోరు కమిటీలో చర్చించి పూర్తి చేయబడిన కమిటీనీ బిజెపి మండల అధ్యక్ష ురాలు కొండేటి అనిత అధ్యక్షతన అధికారికంగా ప్రకటించి మీడియా ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమ ంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం ,మాజీ సర్పంచ్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, మాజీ టౌన్ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్, నూతనం గా బాధ్యతలు స్వీకరించిన మండల ప్రధాన కార్యదర్శిలు సిందం శ్రీనివాస్, మరియు ఆకోజు సాంబయ్య , మండల ఉపాధ్యక్షులు కొట్టూరి రవి ఆ ప్రపంచ దేశాల వద్ద విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## కౌటాల మండలంలో వడగండ్ల వర్షం భీబత్సం.. యాసంగి వరి పంటలకు తీవ్ర నష్టం



**కౌటాల :మే 04,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని సండిగం, కౌటి, పార్డి, విరవెల్లి వడగండ్లవర్షం భీ బత్సం వాళ్ళ యాసంగి వరి పం టలుతీ వ్ర90% శాతం నష్టపోయమనిరైతులు చరవా ణిద్వారా తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి పంటలు నష్టపోయినందునఆదుకోవాలని వేడుకొంటున్నారు.

### గుర్రంపోడు మండలం కాలవపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**గుర్రంపోడు :మే 3** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కాల్వపల్లి గ్రామంలో ఉదయం సుమరు 8 గంటల సమయంలో పొంగ యాదయ్య అను వ్యక్తి కరంటు పని నిమిత్తం కొండమీది అశోక్ అను వ్యక్తి ని ఎలక్ట్రిక్ పని నిమిత్తం తిసుకోని వెల్లగా పనీ చేస్తు వుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో ఎస్సై పసుపులేటి మధు ఇట్టి కేసును సమాచారం వివరించారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

## భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'పేట'లో మెగా జాబ్ మేళా

**వందలాదిగా హాజరైన నిరుద్యోగ యువత**

**ఉద్యోగాలు రావడంతో మురిసిపోయిన నిరుద్యోగులు**



**నారాయణపేట:03** :భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ అయ్యింది. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృ త్వంలో శనివారం నారాయణపేట పట్టణంలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నారాయణపేట జిల్లాతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. అంతకుముందు తనకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులచే డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తాను పుట్టిన గడ్డను అభివృద్ధి చేసుకునే క్రమంలో రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేటలో ఉన్న సమస్యల పరిష్కారంతోపాటు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం హర్షనీయమని అన్నారు. ఇప్పటికే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, లాప్ టాపుల అందజేత, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించడం, అనేక దేవాలయాల పునర్మిణాలకు సహకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా మెగా ఉద్యోగ మేళాను నిర్వహించినట్లు తెలిపారు.నిరుద్యోగుల నుండి భారీ స్పందనభీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో శనివారం నిర్వహించిన మెగా జామేలకు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించింది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి మెగా జాబ్ మేళా ను నిర్వహించి ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల నిరుద్యోగుల కుటుంబ సభ్యులు, జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగుల కోసం ఇప్పటివరకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయలేదని, భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి తమకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉంది అని పలువురు నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి జాబ్ మేళాను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూలకు హాజరై 380 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, అందులో 80 మంది నిరుద్యోగ యువతకు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి ఉద్యోగ నియామక
పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు రావడంతో నిరుద్యోగులు మురిసిపోయారు. అంతకుముందు నిర్వాహకులు వివిధ కంపనీల ప్రతినిధులను, అధ్యాపకులను, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మణిమాల, వేణుగోపాల్, అంజయ్య, ఫౌండేషన్ సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి బిజెపి నాయకులు



**కల్వకుర్తి: మే3** హిందూ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని బిజెపి నాయకులు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణంలోని హిం దూ స్మశానవాటికలను పట్టించుకునే నాథుడే లేడని,కనీస సదు పాయాలు లేక హిందువులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని స్మశాన వాటికలలో కనీస సదుపాయాలైన కరెంటు లైట్లు,కుళాయి నీళ్లు,దుస్తులు మార్చుకునే గదులు లేవు. స్మశాన వాటికలకు రక్షణగా కాటికాపర్లు కూడా లేరు.
స్మశాన వాటికలు అన్ని కూడా కంపచెట్లతో, చెత్తా చెదారంతో నిండిపోయాయి. సమాధి కోసం గుంత తవ్వడానికి కంపచెట్లను తొలగించడానికి జెసిబి లు వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.
పట్టణంలో ఎవరైనా హిందువు చనిపోతే స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి మున్సిపాలిటీలో ఒకే వాహనం,ఒకే వాటర్ ట్యాంకర్ఉన్నాయి.ఒకేరోజు ఇద్దరు లేదాముగ్గురు చనిపోతే తమవంతు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది
2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా స్మశాన వాటికలను పునరుద్ధరించాలని జీవో తెచ్చింది.స్మశాన వాటికల కోసం ప్రత్యేక నిధులు కేటాయించింది.కానీ కల్వకుర్తి పట్టణంలో గల హిందూ స్మశాన వాటికలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి, ఒక్కరూపాయి కూడా అభివృద్ధికి కేటాయించలేదు. గత కేసీఆర్ ప్రభుత్వం గానీ ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ హిందువులకు ఎలాంటి విలువ ఇవ్వలేదు. కనీసం చనిపోయిన తర్వాత అయినా హిందువులను ప్రశాంతంగా దహన సంస్కా రాలు చేసుకునే సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలని,అలాగే కల్వకుర్తి పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు అవసరాలకోసం 10 ఎకరాలలో అన్ని హంగులతో నూతనంగా స్మశానవాటికను నిర్మించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, సూర్య కృష్ణ గౌడ్, గన్నోజు బాబిదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని

**అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సిర్పూర్ (టి)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లాఖాన్**






**సిర్పూర్ టౌన్:మే 3,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో పత్రిక స్వేచ్ఛ పరిరక్షణపై అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేసి ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్స వాన్ని ఘనంగా జరుపు కున్న అనంతరం ఇట్టి దినోత్సవం పురస్కరించు కొని మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియా కు అనాధ పిల్లలు మాహిన్ నిదా,నూరి సభ, ముస్తఫా లకు సిర్పూర్(టి)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు రాజశేఖర్, నీరటి శ్రీధర్,మహమ్మద్ కబీర్ అహ్మద్, శ్రీకాంత్, రవీందర్,శంకర్ సోషల్ వర్కర్ ఇలియాజ్ అహ్మద్, సోషల్ మీడియా అమిన్ ఉద్దిన్ లతో కలిసి 25 కేజీల బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లాఖాన్ మాట్లాడుతూ! గత ఎనిమిది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మహమ్మద్ ఇసుఫ్,ఆసియా బేగం దంపతులకు చెందిన మహీన్ నిదా,నూరి సభ, ముస్తఫా అనాథలుగా మిగిలిపోయారని వీరికి ఉండడానికి ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాస ముంటు న్నారు.అధికారుల నిర్లక్ష్యం తో వీరికి ఇందిరమ్మ ఇల్లు మొదటి జాబితాలో మంజూరు చెయ్యక పోవడం బాధాకరమని స్థానికులు మరియు మీడియా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా అధికారులు ఇండ్లు కేటాయించిన అధికారులు తక్షణమే స్పందించి ఈ అనాధ బిడ్డలకు మొదటి లిస్టులో ప్రధాన్యత కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఆదుకోవాలని
ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తరపున డిమాండ్ చేశారు.

## పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన లింగగిరి గ్రామ ముదిరాజ్ కులస్తులు



**చెన్నారావుపేట: 3 మే** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగగిరి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లికి బోనాల ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి ఇంటికొక్క బోనం చొప్పున, డప్పు చప్పుల నడుమ, మహిళలు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి తరలి వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.
బోనాల్లో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి.గ్రామస్తులు ఆడబిడ్డలకు కొత్త దుస్తులు పెట్టి ఒడి బియ్యం పోశారు.ప్రతి ఏటా పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు తాడేం రామచంద్రు, సాదబోయిన అశోక్, ముదిరాజ్ సంఘం సొసైటీ చైర్మన్ సాదబోయిన రాజు, వైస్ ప్రెసిడెంట్ కుక్కల సతీష్ ,కార్యదర్శి తాడేం ప్రభాకర్, సహాయ కార్యదర్శి కర్కాల రాములు ,కోశాధికారి కుక్కల కుమార్,
డైరెక్టర్లు మెడబోయిన వెంకన్న ,కేశవులు, కాట నర్సయ్య, దాసరి మధుబాబు, కుల సభ్యులు మెదం కుమార్, దాసరి అశోక్, సాదబోయిన బిక్షపతి, మెదం సదయ్య, చేన్నమల్లు, చిన్న కట్టయ్య, బద్రి ,సురేష్ ,సదయ్య, కుల సభ్యులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకున్న కల్వకుర్తి పోలీసులు

**కల్వకుర్తి: మే 3,** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ గారి ఆదేశాల మేరకు కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, సీఐ నాగార్జున,ఎస్సై మాధవ రెడ్డి దొంగతనం కేసులో ఎంతో చాక చక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు.తాళాలు వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు



పాల్పడుతున్న ముగ్గురు దొంగలను కల్వకుర్తి పోలీసులు పట్టుకున్నారు.వీరి నుంచి రూ.2,40,000/- వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కల్వకుర్తి సీఐ నాగార్జున,ఎస్సై లు మాధవ రెడ్డి,రామచందర్ జీ లు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో 21 వ తేదీన జరిగిన ఇంటి దొంగతనం,పట్టణంలో మార్గదర్శి కాలనీలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను శనివారం కల్వకుర్తి పట్టణంలో మధ్యాహ్నం 03 గంటల ప్రాంతంలో అరెస్టు చేసినట్లు సీఐ నాగార్జున తెలిపారు.దొంగతనానికి పాల్పడిన నిందితులు ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొమ్రి యాదగిరి,గోవిందు శివ కుమార్,కల్వకుర్తి మున్సిపల్ సంజపూర్ కు చెందిన బెల్లె శ్రీరామ్ లు కాగా వారి వద్ద నుంచి దొంగతనం చేయడానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు,మోటార్ బైక్,మూడు సెల్ ఫోన్లు,మరొక 10 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామనీ తెలిపారు.నేరస్తులు ఇదే తరహాలో దొంగతనాలు చేస్తున్నారని,జనగామ జిల్లా బైక్ చోరీ కేసులో కూడా నిందితులని పోలీసులు తెలిపారు.మోటార్ బైక్ ను జనగామ జిల్లా పోలీసులకు అందిస్తామని తెలిపారు.పట్టుకున్న నిందితులపై కేసులు నమోదు చేసి,రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.
కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పేదల పెన్నిధికి పుట్టినరోజు...రాజకీయ చాణక్యులు...

**తిరుపతి జిల్లా :**నియోజక వర్గం ప్రజలతో విడదీయరానిబంధం ఎస్ సి వి (శాఖమూరి చెంచు వెంకట సుబ్రమణ్యం) లినాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సత్యవేడు నియోజకవర్గం లోని ప్రజలు మరియు ఆయన అభిమానులు...ఏడు పదులు దాటిన పేదల పెన్నిధి- అపర భగీరధుడు-రాజకీయ చతురత కలిగిన నాయకుడుబిముఖ్యంగా ప్రజాసేవలో చెరగని ముద్రను ప్రజల గుండెల్లో ముద్రించుకున్న ఎస్ సి వి నాయుడు ప్రస్థానం ఈ తరానికి పూర్తిస్థాయిలో తెలియక పోయిన... (వారికోసం) తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాలలో ఎస్ సి వి నాయుడు 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రయాణం, ఆయన చేసిన పలు అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలు ఈ తరం రాజకీయ నాయకులకు సేవా కార్యక్రమాలు చేసే వారికి ఆదర్శం ....ఏ స్థాయిలో, ఉన్న ఎలా ఉన్నా, ఎక్కడున్నా ఆయన ఇంటి గడప తొక్కిన వారికి మాత్రమే తెలుస్తుంది ఆయన ఎలాంటి అభివృద్ధి ప్రదాత సేవ దాత అని....ఏది ఏమైనా సత్యవేడు నియోజకవర్గంతో ఆయనకి విడదీయలేని బంధం ఉంది.... ఇక్కడ రాజకీయ నాయకులతో ముఖ్యంగా స్థానిక ప్రజలతో.... 1975 లో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైతే అప్పటినుండి ఇప్పటివరకు సత్యవేడు నియోజకవర్గంలో ఆయన చూపిన ప్రత్యేక చొరవ నియోజకవర్గ చరిత్రలో లేచిపోతుంది....మాజీ మంత్రి, మాజీ ఎంపీ స్వర్గీయ శివ ప్రసాద్ సత్యవేడు ఎమ్మెల్యేగా- రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు ఎస్ సి వి నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడంతో అప్పటి మంత్రి శివ ప్రసాద్ గారు, ఎస్సివి నాయుడు కలిసి నియోజకవర్గంలో ఏ స్థాయిలో అభివృద్ధి దూసుకుపోయిందో చరిత్ర చెబుతోంది....నియోజకవర్గంలో భారీ వంతెనలు (కాటూరు- కడూరు) నియోజకవర్గంలోని రోడ్ల విస్తరణ , పేదల కు ఇంటి పట్టాలు ఇండ్లు నిర్మించి ఇవ్వడం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించి వారు అన్ని రకాల ఎదగడానికి ఎనలేని కృషి చేయడం, అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం రూలింగ్ లో ఉన్నా కూడా రైతన్నల పక్షాన నిలబడి తెలుగు గంగ నీరు నియోజకవర్గంలోని సత్యవేడు, వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల రైతులు సాగుకు వినియోగించుకోవడానికి, చెరువులకు గంగనీరు తరలించడానికి ధర్నాలు, చేపట్టి ప్రభుత్వానికి ఇక్కడి రైతుల అవస్థలు వినిపించి చెరువులకు నీళ్లను తరలించి రైతన్నలకు అండగా నిలిచిన చరిత్ర ఎస్సీవీ నాయుడు సొంతం.... అనారోగ్యంతో ఎవరు తన గడప తొక్కిన ఉన్నా లేకున్నా వారికి ఆర్థిక సహాయం చేసి తన దత్తత్వాన్ని చాటుకుంటూ.... స్థానిక ప్రజల వద్ద ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకోవడమే కాకుం డా.....గ్రామస్థాయిలో చేసుకునే కార్యక్రమాలు నిర్మించుకునే గుడులకు తన వంతు సహకారం అందిస్తూ.....నిరుపేద ప్రజల



ఇంటిలోని శుభకార్యాలకు ఆర్థిక సహాయం అందిస్తూ......ప్రజల గుండెల్లో చెరగని ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.... శాఖమూరి చెంచు వెంకట సుబ్రహ్మణ్యం నాయుడు చిరకాలం చల్లగా ఉండాలని ఆయన ఇంకా ప్రజలకు రాజకీయంగా మరియు వ్యక్తిగతంగా ప్రజా సేవకు అంకితమై ఈ తరం యువకులకు ఆదర్శంగా నిలవాలని ఆయన పుట్టినరోజు సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు...

# ఆపరేషన్ కగార్ రద్దు కోరుతూ వామపక్షాలు రాస్తారోకో

**వేంసూరు మే 03:**కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం అడవులలోని మావోయిస్టులను చంపడానికి తీసుకొచ్చిన ఆపరేషన్ కగార్ తక్షణమే రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ రింగ్ సెంటర్ లో సీపీఎం,సిఐటియు,సీపీఐ ల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో చేశారు.సత్తుపల్లి వైపు,విజయవాడ వైపు వెళ్లే వాహనాలు భారీగా నిలిచాయి.వాహనదారులు సైతం ఆందోళనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితు లుగా పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కగార్ పేరుతో అడవులలో నివసిస్తున్న అడవి బిడ్డలైన ఆదివాసీలను అన్యాయంగా చంపేస్తారా ?అని మోడీ సర్కారు ను ప్రశ్నించారు.అడవులలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి బూటకపు ఆపరేషన్ స్కీమ్ లు



తీసుకొస్తున్నారని,ఉగ్రవాదుల దాడిని దేశ ప్రజలు మరచి పోవడానికి మోదీ పన్నిన వ్యూహమని అన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి వారు జనజీవన స్రవంతిలో కలిసి జీవించేలా కృషి చేయాలని, చంపు కుంటూ పోతే ఆకలి,దరిద్రం,నిరుద్యోగం అనుభవించే ప్రతి పేద వాడు సాయుధ యుద్ధం వైపు వెళ్లే అవకాశం ఉందన్నారు. సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు మాట్లాడు తూ బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం ప్రకారం అధికారంలోకి మూడోసారి వచ్చిన మోడీ సర్కారు రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుం దనీ దేశ ప్రజలు రాజ్యాంగాన్ని మోడీ భారీ నుండి కాపాడు కోవడానికి దేశ భక్తియుత పోరుబాట పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో:- సిపిఐ మండల కార్యదర్శి పిల్లి భాస్కర్, సీపీఎం మర్లపాడు గ్రామ శాఖ కార్యదర్శి దంకర శ్రీను,సభ్యులు సాధు శరత్ బాబు,బోందల యాకోబు,కాపూరి భగత్ సింగ్, మండల కమిటీ సభ్యులు మోరంపూడి వెంకటేశ్వరరావు, అర్వపల్లి వెంకటేశ్వరరావు,లింగపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కొత్తా అప్పారావు,ఆటో కార్మికులు ముల్లంగి శ్రీను,పుల్లయ్యపాల్గొన్నారు

# దేవాదుల ప్రాజెక్టు ను పూర్తి స్థాయిలో పూర్తి చేస్తాం

**రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**దేవాదుల పంపు హౌజ్ లో వివిధ అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రులు**







**వరంగల్ జిల్లా** :దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తి స్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్చాలను అందజేశారు.దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటి పారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు.దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగు నీటిపారుదల శాఖ ఈఎన్సి అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష

**వరంగల్ జిల్లా :**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రం లోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాల న్నారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరా లను పరీక్ష కేంద్రాల లోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పని సరిగా తీసుకొని రావాలని అన్నారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు, వెండి,ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడ వని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్సురెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు.ఈ సమావేశం లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ తరుపున చదువుల కోసం ఆర్థిక సహాయం

**హుజూర్నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లో ఆర్థిక సహాయం..**



**నేరేడుచర్ల :** హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండల పరిధిలోని దిర్శించర్ల గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లో ఇటీవల వెలువడిన 10 వ తరగతి పరీక్షల ఫలితాల్లో గవర్నమెంట్ పాఠశాలలో జిల్లా లో మూడవ ర్యాంక్, మండల పరిధిలోని మొదటి ర్యాంక్ సాధించినదామరచర్ల ప్రణవి, దామరచర్ల రవి నాగలత ల కుమార్తె, 564 మార్కులు సాధించడం జరిగింది.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కూడా మంచి మార్కులు సాధించి నందుకు హుజూర్ నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆ విద్యార్థికి సన్మాన కార్యక్రమం నిర్వహించి,ఆర్థిక సహాయం నాలుగు వేల రూపాయలు పై చదువులు కొరకు అందచేయడం జరిగింది.. ఆయన మాట్లాడుతూ జనసే అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థుల కి సహాయం చేయడం, సమాజం లో చదువు కు ఉన్న ప్రాధాన్యత గురించి తెలియ చేయడం జరిగింది,, ఆ విద్యార్థి పై చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించి తను కూడా భవిషత్ లో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచి, ఎంతో మందికి తోడ్పాటు అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో విద్యార్థి ప్రణవి, వారి తండ్రి రవి, జనసేన వీరమహిళలు సరికొప్పుల విజయలక్ష్మి, వరమ్మ, జనసైనికులు సాయిచరణ్, చందు, కొమ్మరాజు శ్రీను, ప్రసాద్, అంజి, రవి, అర్జున్, సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, దేవిరెడ్డి నాగిరెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు..

# దళితులకు దేవాలయ ప్రవేశాలు అందని ద్రాక్షేనా!

**దళిత యువకున్ని నడిరోడ్డుపై బట్టలు ఊడదిసి కొట్టిన మనువాధులను కఠినంగా శిక్షించాలి.**

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.**



**ఉమ్మడి వరంగల్** :సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో అంజనేయ స్వామి దేవాలయం లోకి దళిత సామాజిక వర్గమైన బేడ బుడగ జంగం కులానికి చెందిన యువకుడు ఆజయ్ ప్రవేశించా డని అతన్ని నడిరోడ్డుపై బట్టలూ డదిసి తాళ్ళతో కట్టేసి, నడిపిస్తూ విచక్షణ రహితంగా కొట్టడం సభ్య సమాజం తల దించుకోవాలని, దళిత కుటుంబాలకు ఆలయ ప్రవేశాలు అందని ద్రాక్షలాగా మారాయని, దళిత యువకున్ని చిత్ర హింసలకు గురి చేసిన మను వాధ కుల ఉన్మాధులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్య క్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఆధునిక ఐ టెక్నాలజీగా పేరొందుతున్న తరుణంలో కుల వివక్షత అనేక రూపాల్లో బుసలు కొడుతుందని, దళితులకు ఎన్ని చట్టాలున్న దుండగులకు అవి చుట్టాలుగా మారయన్నారు. దళితులు ఈ దేశంలో మంచి దుస్తులు వేసిన తప్పే, గుర్రపు బండి ఎక్కిన, పెళ్లి ఉరేగింపులు చేసిన, కొత్తగా బుల్లెట్ బండి కొన్న, అంబేద్కర్ రింగ్ టోన్స్ పెట్టుకున్న ఆఖరికి ఊరికి దూరంగా ఉన్న దళిత జాతికి దేవాల య ప్రవేశాలు కూడా శాపంగా మారాయన్నారు. దళితుల రక్షణకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి మానవ రూపంలో ఉన్న మనువాధులను ప్రజా సమక్షంలో కఠిన శిక్షలు వేయాలని అన్నారు.దళిత యువకుడు ఎద్దైన తప్పు చేస్తే చట్టానికి అప్పగించాలి కాని, చట్టాన్ని చేతులోకి తిసుకోని దాడులు చేయడం హేయ మైన చర్యన్నారు .ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కలం వీరుడు రవి కుమార్



**తిరుపతి జిల్లా..:**తిరుపతి ప్రాంతంలోని చిన్న గ్రామం పాడిపేట లో రవికుమార్ అనే యువకుడు ఉండేవాడు. చిన్నప్పటి నుంచే అతనికి ఒక ఆసక్తి గ్రామంలో జరిగే ప్రతి చిన్న సంఘటనను గమనించడం వాటి వెనుక వున్న వాస్తవాలను తెలుసుకోవడం. బడి చివర ఉండగానే, అతను స్కూల్ గోడపై పెట్టిన అవినీతి వార్తల పోస్టర్లను చదివేవాడు. తండ్రి ఒక రైతు, తల్లి గృహిణి. కానీ రవికుమార్ కల మాత్రం ప్రత్యేకం జర్నలిస్టు కావాలి.నిజాన్ని వెలుగులోకి తేవాలనే తపన పత్రికాశాస్త్రం చదివిన తర్వాత, తిరుపతి నగరంలోని ఒక చిన్న పత్రికలో ఉద్యోగం వచ్చింది. మొదట చిన్న చిన్న వార్తలే రాశాడు. కానీ ఒక రోజు, జిల్లాలో ఒక స్కూల్‌లో పిల్లలకు ఇచ్చే మధ్యాహ్న భోజనంలో పురుగు ఉన్న విషయం తెలిసింది. అది చిన్న విషయం అనకుండా విచారించి రిపోర్ట్ చేశాడు. వెంటనే ఆ స్కూల్ మీద విచారణ మొదలైంది. ప్రజల అభిమానం అతనిపై పెరగటం ప్రారంభమైంది.ప్రజల వాణిగా మారిన జర్నలిస్ట్ ఒక గ్రామంలో ఏడాదిగా నీటి లేని పరిస్థితి ఎదురవుతుంటే, మీడియా దృష్టిలోకి తీసుకురావాలనే సంకల్పంతో, రవికుమార్ అక్కడికి వెళ్లి వార్తను ప్రసారం చేశాడు. మూడు రోజులలోనే ట్యాంకర్లు పంపించారు.సాహసం భయం లేని జర్నలిజం.ఒకసారి మావోయిస్టుల ప్రభావం ఉన్న అడవి ప్రాంతంలో తప్పిపోయిన కుటుంబాలపై కథ రాయాలంటే ఎవరు ముందుకు రాలేదు. కానీ రవికుమార్ ముందుకు వెళ్లాడు. పోలీసుల అనుమతి తీసుకుని ఆ గ్రామాల్లో జీవిస్తున్న ప్రజల మాటలు తెచ్చి, దేశవ్యాప్తంగా ప్రచురించాడు. నైతిక విలువలతో జర్నలిజం ఒక ప్రముఖ నాయకుడిపై వార్త రాయాల్సి వచ్చినప్పుడు, వాస్తవాలు కచ్చితంగా సేకరించి, ప్రూఫ్ లేకుండా ఏదీ రాయకుండా ఉండటం ద్వారా అతడు తన నైతికతను నిలబెట్టుకున్నాడు.న్యాయం కోసం కలంతో పోరాటం.ఒక సామాన్య కూలీ మీద తప్పుగా దోషం మోపినట్టు తెలిసినప్పుడు, రవికుమార్ నిర్ధారిత సమాచారం సేకరించి, రిపోర్ట్ చేశాడు. ఆ కథ పాఠకుల మనసును కలచివేసింది. కూలీ మళ్లీ స్వేచ్ఛను పొందాడు. ప్రజల్లో చైతన్యం రేపిన కలం రవికుమార్ ఆరోగ్యంపై, విద్యపై, మహిళల హక్కులపై, యువతకు మార్గనిర్దేశకంగా కథనాలు రాయటం ప్రారంభించాడు. వాటిని చదివిన చాలామంది యువత విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు.పరిశోధనలో పటిమ పాత పద్ధతుల్లో కాకుండా, సోషల్ మీడియా, వీడియో రిపోర్టింగ్, పోస్ట్ కార్డులు వాడుతూ కథనాలను ప్రజలకు చేరవేశాడు. యువతతో నేరుగా అనుసంధాన మయ్యాడు.సంచలనం కాదు సత్యం ముఖ్యం.ఒకసారి ఓ సెలబ్రిటీ వివాదంపై కథ రాయ మన్నారు. కాని ఎలాంటి ఆధారాలు లేకుండా వదులు వార్తలు రాయలేడు. తన జర్నలిజాన్ని గౌరవించాడు.కలానికి బాధ్యత ఉన్నదన్న నమ్మకం.అతను ఎప్పుడూ చెప్పే మాట కలం తుపాకీ లా కాదు కానీ ప్రజల మనస్సులను జాగృతం చేయగల శక్తి కలది.ఈ నమ్మకంతో ఇంకా వాస్తవాలను వెలికితీయడంలో, ప్రజలకు వినిపించని గొంతుగా నిలబడటంలో ముందున్నాడు.

# కాంగ్రెస్ వల్లే దేశవ్యాప్త కులగణనకు కేంద్ర నిర్ణయం

**టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య**



**ఉమ్మడి వరంగల్**

కాంగ్రెస్ పార్టీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కుల గణన, జన గణన చేస్తామని నిర్ణయం తీసుకుందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాజ భద్రయ్య పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర చేసి ఈ దేశంలో 70 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇంకా నిరుపేదలు రాజకీయంగా, ఆర్థికం గా, సామాజికంగా వెనుకబడి ఉండడానికి కారణం తెలుసుకొని దేశంలో కుల గణన చేస్తానని మాట ఇచ్చినాడు. ఆ మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణనను చేసి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనతోనే దేశ వ్యాప్తంగా కుల గణన అంశం చర్చకు వస్తుందని, దీని కోసం ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా రాహుల్ గాంధీకి రాజభద్రయ్య ధన్యవాదాలు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సమ్మర్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలి...



**భీమవరం:** సమ్మర్ క్యాంప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈది ఫౌండేషన్ ఫౌండర్ ఈది రవికుమార్ అన్నారు. భీమవరం పెదపేట ఏదోను ప్రార్థన మందిరంలో సండే స్కూల్ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పౌండేషన్ ద్వారా సుమారు 300 విద్యార్థులకు నెలరోజుల పాటు డాన్స్, పాటలు, మాన సిక ధైర్యంపై అవగాహన వంటి విపిసి శిక్షణ అందించ బడు నని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాంతకుమారి, ఫిలిం శేఖర్, గాతల సందీప్, ఆదర్ రాజు, భీమవరం, ఉండి నియోజక వర్గ 300 సండే స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

# గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నందు చోటు దక్కించుకున్న యర్నగూడెం మహిళ



**గోపాలపురం:**తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామానికి చెందిన నల్లం తులసీమణి సంగీతానికి సంబంధించి స్వరళీ స్వరాలను కీబోర్డ్ పై పలికించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు విజయవాడకు చెందిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు పాస్టర్ అగస్టీన్ దండంగి సారథ్యంలో 2024 డిసెంబర్1వ తేదీన18 దేశాల నుండి ఒకేసారి 1046 మంది కళాకారులు ఎలక్ట్రానిక్ కీబోర్డు ద్వారా40 సెకన్లలో సప్త స్వరాల ను ప్లేచేసి ఇన్స్ట్రాగ్రామ్ లో ఒక గంటలో అప్లోడ్ చేసారు గిన్నిస్ ప్రపంచ రికార్డ్ లో ఇదే మొదటి సారిగా రికార్డ్ కాబడిందని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అద్యుడికేటర్ రిచ్ స్టీఫెన్ రిచర్డ్ సన్ ప్రకటించారు ఈసందర్భంగా విజయవాడ మెట్రోపాలిటన్ మిషన్ చర్చ్ నందు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ధ్రువపత్రాన్ని మెడల్ ను తులసీమణి అందుకున్నారు వీణ గాత్రంలో ప్రావీణ్యం కలిగిన తులసి సంగీతంలో మరింత సాధన చేస్తానని తన విజయానికి భర్త నాగేంద్ర కుమార్ ప్రోత్సాహమే కారణమని ఈవిజయం తనభర్తదే అని తులసి అన్నారు తమ గ్రామానికి చెందిన మహిళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ నందు స్థానం సంపాదించుకోవడం పట్ల పలువురుగ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ తులసీమణికు అభినందనలు తెలుపుతున్నారు

# బాదిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు:-** కవలం 24 గంటల వ్యవధిలో మెరుగైన వైద్యం కోసం రూ.2 లక్షల ఎల్ వో సి మంజూరు రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూ డదనీ రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.శనివారం ఆగిరిపల్లి మండలం ఆగిరపల్లి గ్రామానికి చెందిన పి.నాగరాజు అనా రోగ్యంతో బాధపడుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం కొంత ఆర్థికసహాయం కోసం కుటుంబ సభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారి దృష్టికి తీసుకురాగా కేవలం 24 గంటల్లో శనివారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,2లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేవలం 24 గంటల్లో ఆర్థిక సహాయం అందడంతో బాధిత కుటుంబం సమయానికి దేవుడిలా మంత్రివర్యులు అదుకొన్నారని తమ కృతజ్ఞతను తెలిపారు.

# ఎస్సీలు చర్చిలకు వెళితే ఎస్సీ హెూదాలను కోల్పోతారని హైకోర్టు తీర్పుపై క్యాండిల్ ర్యాలీ...



**భీమవరం :** ఎస్సీలు చర్చిలకు వెళితే ఎస్సీ హెూదాలను కోల్పోతారని హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ దళిత క్రైస్తవుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేసారు. డా బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ కన్వీనర్ కోనా జోసెఫ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భారత రాజ్యాంగం దేశంలో పుట్టిన వ్యక్తి ఏ మతాన్ని అయినా స్వీకరించ వచ్చునని, హైకోర్టు తీర్పును పున పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గంటా సుందర్ కుమార్, ఈది రవికుమార్, పిల్లి మునలయ్య, గాతల సందీప్, కమలకర్, ఈది రాజశేఖర్, శేఖర్, ఆధార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ఎప్పుడూ ప్రజల పక్షమే

**పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సీనియర్ విలేకరి ఈనాడు ప్రసాద్‌కు ఘన సన్మానం ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటడం**



**చిలకలూరిపేట:**ప్రజాస్వామ్య మనుగడకు నాలుగోవ స్తంభంగా నిలిచే పత్రికలు, మీడియాకు అందులో పనిచేసే జర్నలిస్టులకు స్వేచ్ఛ అవసరమని ఆర్‌వీఎస్ సీవీఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు, సీనియర్ నటుడు వంకాయలపాటి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ ఈనాడు దినపత్రికలో అత్యధిక కాలం పనిచేసి అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లటానికి దోహదపడ్డారని, ఇటీవల నటనలో రాష్ట్ర ప్రభుత్వ కందుకూరి పురస్కారం కూడా అందుకున్నారని, అటువంటిని మహెూన్నత వ్యక్తిని ఎంచుకొని సన్మానం చేయడం సముచిత నిర్ణయమన్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధినిర్వహణ చేయడం జర్నలిస్టులకే సాధ్యమని అన్నారు. తీవ్రమైన ఒత్తిళ్ళ నడుమ విధి నిర్వహణ చేస్తున్న జర్నలిస్టులకు స్వచ్ఛ అవసరమని తెలిపారు. మీడియా ఎల్లప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని, ఆదే అత్యంత ప్రాధాన్యత అని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలపట్ల, సమాజంపట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించే జర్నలిస్టులకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ యూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనాడు ప్రసాద్‌గా సుపరిచితుడైన ప్రసాద్‌ను సన్మానించుకోవడం తమకు గర్వంగా ఉందని, ఆయన మార్గదర్శకత్వంలో సూచనలు అందుకొని క్లబ్ సభ్యులు పయణించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు, క్లబ్ సభ్యులు కలిసి ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటటం జరిగింది.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి,కొండపాటి రమేష్, పెనుమల మనోహర్,మర్రిపూడి వాసు,నరసింహ శ్రీకాంత్, కొచ్చర్ల చందు, నాదెండ్ల సుందరబాబు, రావిపాటి రాజా, తదితరులు ఉన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటాం



**ఏలూరు:-**స్కానింగ్ సెంటర్లలో నిఘాతో పాటు అవగాహన సదస్సులు నిర్వహించాలి.జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని అటువంటి స్కానింగ్ సెంటర్లను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని హెచ్చరించారు. . స్థానిక జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఛాంబర్లో పిసి %డ% పియన్ డిటి యాక్టు -1994 అమలుపై ఏర్పాటైనా జిల్లా స్థాయీ కమిటీ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని అధ్యక్షతన వైద్యాధికారులు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ,పురుషులు ఇరువురు సమానమేనని, నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోను తక్కువ కాదన్నారు. అందుకే ఈనాడు అన్నిరంగాల్లోనూ స్త్రీలు మగవారితో సమానంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి సిద్ధ పడుతున్నారని ఇది చాలా బాధాకరం అని, ఇటువంటి సంఘటనలు రూపు మాపడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం తీసుకు వచ్చి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టం పటిష్టంగా అమలు పరిచి,జిల్లాలో స్త్రీ నిష్పత్తిని గణనీయంగా పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 115 స్కానింగు సెంటర్లలో ఎప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలని అన్నారు . అలాగే రిజిస్టర్లు, రికార్డులు,ఓపెన్ నిర్వహణ తాలూకా రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని,కంప్యూటరు డేటాను కూడా పరిశీలన చేయాలన్నారు.ఎక్కడైనా లింగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచు తామన్నారు.అటువంటి స్కానింగు సెంటర్ల పై అధికారుల బృందంతో వెళ్ళి విచారణ చేసి,రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి,జరిమానా వేసి జైలు శిక్ష విదింస్తామని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని అన్నారు.ఈ సమావేశంలో డెమో ఇంచార్జి డా.కె.ప్రదీప్తి, వైద్యాధికారులు డా.ఏ.దీపక్ కుమార్,డా.కె.భాను శైలజ,పిపి కె.సీతా రామారావు, న్యాయవాది వడ్డి సత్యరవి, హెల్త్ ఎడ్యుకేటరు యన్.విజయకుమార్, డిప్యూటీ డెమో డి.నాగ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం లో మానసిక రుగ్మతతో యువకుని ఆత్మహత్య కలకలం...

**భయాందోళనలో స్థానికులు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు....**



**,భీమవరం:**భీమవరంలో మానసిక రుగ్మతతో యువకుని ఆత్మ హత్య కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే భీమవరం పట్ట ణం ఉండి పెదపేటకు చెందిన గాతల క్రాంతి కుమార్ (36) అనే యువకుడు గా పోలీ సులు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం యువకుడు శనివారం ఉండి రోడ్డులో ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. గాతల క్రాంతి కుమార్ ఫిష్ ప్యాకింగ్ పనికి వెళు తూ రోజు పని చేస్తుంటాడు.శుక్రవారం అతనికి గాయం కావడంతో శనివారం చికిత్స కోసం తండ్రి భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రికి వచ్చిన తరువాత అక్కడ నుంచి క్రాంతి కుమార్ బయటకు వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లోని పోలీస్ క్వార్ట ర్స్ నందు ఇంటిలోకి వెళ్లి తనను చంపి వేస్తారు. తలు పులు వేసేయండి అని అరి చినట్లు కొందరు ఆ చెబు తున్నారు. గృహంలో ఉన్న వారు అతనిని దొంగ అనుకుని అక్కడ నుండి తండ్రికి ఫోన్ చేయగా అతను కుమారుడని దొంగ కాదని పనికి వెళుతూ ఉంటాడని, ఆసుపత్రికి వచ్చా మని స్థానికులకు చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో క్రాంతి కుమార్ను స్థానికులు, పోలీసులు వదిలివేశారు. తండ్రి అతనిని తీసుకొని వర్మ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా యనమదుర్రు కాలువలో క్రాం తికుమార్ దూకినాడు. అక్కడ ఉన్న ప్రజలు, పోలీసులు, ఫైర్ సిబ్బంది ఆ కాలువ నుండి అతనిని బయటికి బయటకు తీసి అతని రక్షించి మెరుగని చికిత్స కోసం మెరుగైన వర్మ హాస్పిటల్ కు తీసుకుని వెళుతుండగా మార్గం మధ్యలో పండ్ల బళ్ళు వారి వద్ద ఉండే చాకులు కత్తులు వంటివి బలవంతంగా తీసు కుని ఉండి రోడ్డు మల్టీప్లెక్స్ సెంటర్ వరకు వెళ్లే సమయం లో పదునైన రంపపు చాకుతో మెడభాగంలోనూ, చేతి భాగం లోనూ, కాలు భాగంలో తీవ్ర గాయాలు కావడంతో రక్త స్రావం ఎక్కువగా సంభ వించింది. తండ్రికి అనారోగ్యం వల్ల అతనిని అదుపు చేయ లేక పోయాడు. ఈ పరిస్థితుల్లో ప్రజలు కూడా భయభ్రాం తుల య్యారు. స్పృహతప్పి పోయిన క్రాంతి ను భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో చని పో యాడు.భీమవరం టూ టౌన్ సీఐ కాళీ చరణ్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి మృతుడి తండ్రి జాన్ ను విచారించి కేసు నమోదు చేశారు.

# సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

**- విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పనులు**
**- రూ.5.73 కోట్లతో చేపట్టిన 52 సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**





**ఏలూరు:**జిల్లాలో రూ. 5.73 కోట్లతో చేపట్టిన సోషల్ వెల్ఫేల్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో హాస్టల్స్ అభివృద్ధి పనుల పురోగతిపై సోషల్ వెల్ఫేర్ అధికారులు, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్స్ లో విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని హాస్టల్స్ లో రన్నింగ్ వాటర్, టాయిలెట్లు, బాత్ రూమ్స్ లకు తలుపులతో మరమ్మతు పనులు పూర్తిచేయాలన్నారు. వేసవి సెలవులు అనంతరం హాస్టల్స్ తెరిచేనాటికి పురోగతిలో ఉన్న పనులన్నీ పూర్తిచేయాలన్నారు.సంబంధిత పనులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని, సంబంధిత సంక్షేమ హాస్టల్స్ అధికారులు పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. శిథిలావస్థలోవున్నట్లు గుర్తించిన 8 సంక్షేమ హాస్టల్స్ విషయంలో భవనాలు తొలగించడం, నూతన హాస్టల్స్ నిర్మాణానికి ప్రతిపాధనలు సిద్దంచేసి సమర్పించాలన్నారు. ఇంకా హాస్టల్స్‌లో చేపట్టవలసిన అత్యవసర పనులను గుర్తించి అంచనాలతో జాబితాను సమర్పిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ఇన్ చార్జి జాయింట్ డైరెక్టర్ ఎం. ముక్కంటి, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం పుష్కరించుకుని చింతలపూడి లో అవగాహన సదస్సు



**చింతలపూడి:-**అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన వారోత్సవాల్లో భాగంగా శనివారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్ లో చింతలపూడి మండల ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ప్రెసిడెంట్ చేకూరి వెంకట రమణారావు ఆధ్వర్యంలో కార్మిక చట్టం కార్మికులకు న్యాయ సేవలు అసంఘీత రంగ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేయించు కుంటే ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఇదివరకే పేరు నమోదు చేయించుకుని సంవత్సరం దాటిన వారు గ్రామ సచివాలయంలో రెన్యువల్ చేయించుకోవచ్చని అదేవిధంగా ఆర్థిక స్తోమత లేని వారు మండల న్యాయ సేవా సంస్థ ను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు అన్నారు ఈ కార్యక్రమానికి చింతలపూడి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ కార్మిక చట్టం బాల కార్మికుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి డ్రైవర్లకు తప్పకుండా లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా శ్రద్ధ వహించాలన్నారు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్నవారు ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశం ఉందని వృద్ధ తల్లిదండ్రులను చూడవలసిన బాధ్యత వారి పిల్లలకు ఉంది వారిని చూడలేకపోతే తల్లిదండ్రులు ఆర్టీవో వద్ద అర్జీ చేసుకుని పిల్లల నుండి భరణం పొందవచ్చు అని అన్నారు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణం చేస్తే ఫైన్ విధించి కేసులు పెట్టడం జరుగుతుంది మీ కుటుంబాలతో సంతోషంగా జీవించాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మెంబర్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపర్నెంట్ పి. జి నాయుడు పోలీస్ వారు తదితరులు పాల్గొన్నారు

# 10 ఫలితాలో రేగొండ ఎంజెపి బాలుర ప్రభంజనం..

**ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు..**



**రేగొండ,మే3 :**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పది ఫలితాల్లో ఎం జే పి రేగొండ బాలుర పాఠశాల విద్యార్థులు 100% ఫస్ట్ క్లాస్ సాధించి ప్రభంజనం సృష్టించారు రేగొండ ఎం జె పి బాలుర గురుకుల పాఠశాలలో విద్యన భ్యసిస్తున్న విద్యార్థులు మొత్తం 75 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా మొత్తం విద్యార్థులు మొదటి ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించడం పట్ల ఎం జె పి జిల్లాకన్వీనర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వరరావు ఉపాధ్యా య బృందాన్ని విద్యార్థులను అభినందిం చారు. రేగొండ ఎం జె పి బాలుర పాఠశాల లో 75 మంది పరీక్షలు రాయగా అందు లో మొదటి అయిదు ర్యాంకుల్లో విద్యార్థు లైన సిహెచ్ అజయ్ 573/600, ఎన్ సూర్య తేజ 567/600,ఎం హర్ష వర్ధన్ 565/600,ఎస్ సాయి సత్యప్రసాద్ 563/600, ఎ ప్రవీణ కుమార్ 561/600 మొదటి ఐదు స్థానాల్లో అత్యధిక మార్కు లు సాధించి నారని, వీరి తో పాటు 76 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి 35 మందికి పైగా 500 పైగా మార్కులు సాధించి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపినారని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తమ విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించిన విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ చూపి 100కు 100% సాధించడం పట్ల విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాద్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ జిల్లా కన్వీనర్ అయిన ఏ, వెంకటేశ్వర్లు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఏటూరు నాగారం మండలం లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ మే 03 :** ఏటూరు నాగారం మండలంలో కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టిన రోజు సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో, ఎండి ఖాజా పాషా, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, దన్నపునేని కిరణ్, నూతి కృష్ణమూర్తి, ఎండి వలీ బాబా, తురం పద్మ, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సీనియర్ నాయకులు మహిళలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

# చెల్పూర్ కు మహర్దశ.. రూ.5కోట్లతో మోడ్రన్ బస్టాండ్ : ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి /గణపురం, మే 3 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీలో నూతన బస్టాండ్ కు త్వరలో మోక్షం లభించనుందని,



రూ.5కోట్లతో మోడ్రన్ బస్టాండ్ ఏర్పాటు కానుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న చెల్పూర్ ప్రజల సమస్య దృష్టిలో ఉంచుకుని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టి సారించారు. దీనితో జెన్కో సౌజన్యంతో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు శనివారం కేటీపీపీ సీఈ ప్రకాష్ తో స్థల పరిశీలన చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ%ొ% రెండు ఎకరాల్లో మోడ్రన్ బస్ స్టాప్ నిర్మించేందుకు సీఎండీ ఆఫీసుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. బస్టాండ్ కు రెండు ఎకరాలు కేటాయించాల్సిందిగా కోరడం జరిగిందని గత మూడు నెలల క్రితమే జెన్కొ నుండి రూ.5కోట్ల సిఎస్సార్ నిధులు కేటాయిం చడం జరిగిందన్నారు. టెండర్లు పూర్తిచేసి 60 గుంటల్లో బస్టాండ్ నిర్మాణానికి శిలాఫలకం వేసి త్వరలోనే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు వారు తెలిపారు.బస్టాండ్ నిర్మాణానికి డబ్బులు తక్కువ పడితే తన నిధుల నుండి కేటాయించి మోడ్రన్ బస్టాండ్ నిర్మించడం జరుగు తుందన్నారు. జెన్కో యాజమాన్యానికి ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, నాయకులు కొత్త వెంకన్న, లక్కం రాములు, కావటి రవి, సూరినేని సంపత్ రావు, పిన్నింటి మాధవరావు, కాల్వ రాంరెడ్డి, తోట సంతోష్, జకినపెల్లి బిక్షపతి, నాగరాజు, బీరెల్లి నరేష్ కంచర్ల కుమార్, కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, కారోబార్ వేణు, జెన్కో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంట తోటలు నష్టపోయిన రైతులు అధికారులకు ఫిర్యాదు చేయాలి..

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్..**

**రేగొండ,మే 3:**భూపాలపల్లి జిల్లాలో గత రెండు రోజుల్లో కింద అకాల వర్షం, గాలి వీచిన గాలులకు ఉద్యాన పంట తోటలు సాగు చేస్తున్న నష్టం పై అధికారులకు రైతులు ఫిర్యాదు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్ పేర్కొన్నారు. రెండు రోజుల కింద అకాల వర్షం గాలి బీభత్సంతో జిల్లాలో రేగొండ గణపురం మహా ముత్తారం మండలాల్లో పంట నష్టం జరిగిన ఉద్యాన తోటలను శనివారం సందర్శించిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్ తో పాటు ఉద్యానవన శాఖ అధికారి వై మణి లు వేరువేరుగా నష్టపో యిన పంటలను సందర్శించి పరిశీలించారు. ఘణపురం బుర్ర కాయల గూడెం మామిడి తోటను రైతుతో కలిసి పరిశీలించి, అక్కడి నుంచి రేగొండ మండలం రేపాక బాగిర్తి పేట గ్రామాలలో రైతులు ఉద్యాన వన పంటలు మామిడి తోటలు,అరటి, మునుగ తోటలను జిల్లా అధికారి సునీల్ కుమార్ రైతులతో కలిసి విరిగిపడి ఉన్న తోటలను పరిశీలించి అంచనాలను రూపొం దించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం మేరకు శనివారం నుంచి అకాల వర్షంతో ఉద్యానవ పంటలే అక్కడక్కడ ఎక్కువ శాతం రైతులు నష్టపోయిన నేపథ్యం లో అధికారులు సందర్శిం చారు.అకాల వర్షంతో నష్టపోయిన ఉద్యానవన రైతులు సాగు చేస్తున్న అరటి మామిడి మునగ తోటలకు తీవ్ర నష్టం వాటిలిం దని, జిల్లాలో నష్టపో యిన రైతులు సాగు చేసిన పంటల వివరాల ను స్థానిక వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతుల తమ తమ ఫిర్యాదు ద్వారా దరఖాస్తులు అందించాలని సునీల్ కుమార్ రైతులకు సూచించారు.



# భూ భారతి పైలట్ మండలంగా రేగొండ..

**5 నుంచి రెవెన్యూ సదస్సులు.. తాసిల్దార్ శ్వేత.**

**రేగొండ,మే3 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై రేగొండ మండలంలో ని రెవెన్యూ గ్రామాల్లో చట్టంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 5 నుంచి 12వరకు రెవిన్యూ సదస్సులు జరుగుతాయని మండల తాసిల్దార్ కే శ్వేతారావు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో భూ భారతి చట్టం పైలట్ జిల్లాలో భాగంగా భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పైలట్ మండలం గా మే 5 నుంచి అమల్లోకి వస్తున్న నేపథ్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ అవగాహన సదస్సులు రేగొండ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలోని రైతులకు,రైతు సంఘాలకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ శ్వేతారావు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కరించుటకు రేగొండ మండలమును పైలెట్ మండలంగా ఎన్నుకోవడం జరిగింది. దానితో మే 5 నుండి 2 వరకు మండలములో సంబంధిత అధికారులతో కలిసి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో భాగముగా 5 నుండి 12 వరకు మండలములోని రెవెన్యూ గ్రామాలలో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 వరకు రెవెన్యూ అధికారులు హాజరు అయ్యి ప్రజల వద్ద నుండి భూ సమస్యల పై అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, అంతే కాకుండా రెవెన్యూ సదస్సుల పై సలహాలు సూచనలకోసం రేగొండ మండల కేంద్రములో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగినదని ,కావున ఇట్టి రెవెన్యూ సదస్సులను మండల రైతులు ప్రజాప్రతినిధులు రైతు సంఘాల నాయకులు అవగాహన పెంపొందించేందుకు ఉపయోగపడే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోగలరని మండల తహశీల్దార్ కే శ్వేత కోరారు.



# దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది

**సన్న బియ్యం పంపిణీతో 84 శాతం నిరుపేదలకు ఆకలి తీరుతోంది**
**ధాన్యం పండించడంలో ఉమ్మడి రాష్టంలోని రికార్డును అధిగమించాం**
**రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**
**భారీ స్థాయిలో భద్రకాళి చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులు**
**రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన మంత్రులు**

**ములుగు ప్రతినిధి మే 03 :** హనుమకొండ: దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా సాగునీటిపారుదల, పౌర సరఫరా శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్కలతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు.ఈ సమావేశంలో రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరా ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీటిపారుదల శాఖ అభివృద్ధి పనుల పురోగతి, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ ను కూడా సందర్శించడం జరిగిం దన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలను స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండని వరి పంట తెలంగాణలో వానాకాలం, యాసంగిలో పంటలు పండిందన్నారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. రబీ, యాసంగి సీజన్లకు సంబంధించి సన్న ధాన్యానికి 500 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ రెండు సీజన్లలో తెలంగాణలో పండినంత ధాన్యం ఉమ్మడి రాష్ట్రంలో పండలేదన్నారు. 80 నుంచి 84% జనాభా కు సన్న బియ్యంతో భోజనంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదని అన్నారు. అధికారులు వేరిఫైచేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామన్నారు. 3 లక్షల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఎఫ్సీఐకి ధాన్యం అమ్మే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. ప్రభుత్వం సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా ఐదు లక్షల ఎకరాలకు వచ్చే విధంగా సాగునీరు నిరంతర అందించేలా ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పష్టమైన ప్రణాళికతో రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. ఇప్పుటివరకు రెండున్నర లక్షల వరకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. దేవాదుల పూర్తి చేసి ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క బ్యారేజ్ కు తెలంగాణ రాష్ట్రానికి గోదావరి నది జలాలను 40% పైగా నీటిని కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు చత్తీస్గడ్ ముఖ్యమంత్రితోను చర్చించినట్లు తెలిపారు. ఆయకట్టు కు సాగునీరు అందించేందుకు సంవత్సరానికి 23 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన నిధులను కేటాయించి పూర్తి





చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సాగు నీటి పారుదల శాఖను అలోపేతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సూచించిన విధంగా సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతా మన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు అంశంపై సంబం ధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా ఇరిగేషన్ అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను, ఆగివున్న పనులన్నింటిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి రైతన్నలకు సస్యశ్యామలంగా నిరందించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరిం చేందుకు అధికారులతో సమీకక్షించినట్లు తెలిపారు. వర్షాకాలం లో ఏవిధంగా ధాన్యం పండించారో అదేవిధంగా వేసవిలో కూడా ధాన్యం పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల అందించిన పండించిన ధాన్యాన్ని సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులు ప్రభుత్వం చిత్తశుద్ధి చేస్తుందన్నారు. భద్రకాళి పురాతన చెరువని, 50% పనులు పూర్తి అయ్యాయని అన్నారు. రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఇది అధికారుల పనితీరు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. జంట నగరాలు అద్భుతమైన ట్యాంకు అని, బ్యాలెన్స్ వర్క్ ను షార్ట్ టెండర్లను పిలిచి పూర్తి చేస్తామన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు పనులు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో గిరిజన గ్రామాలు అధికంగా ఉన్న దృష్ట్యా ఆయా గ్రామాల పరిధిలో వాగులు ఉన్నందున చెక్ డ్యామ్ లను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి కాలువల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు ఈ సందర్భంగా తమ తమ నియోజకవర్గాలలోని సాగునీటి కాలువ లు, చెరువులు, వాగులు, సాగునీటికి ఇబ్బందులు, తదితర సమస్యలను మంత్రుల దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట,భూపాలపల్లి, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కె ఆర్ నాగరాజు, సత్యనారాయణ రావు, మురళి నాయక్ మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటిపారుదల శాఖకు సంబంధించి ఎమ్మెల్యేలు సూచించిన అంశాలపై ఈఎన్సీ అనిల్ కుమార్, అశోక్ కుమార్ వాటి పరిష్కారానికి తీసుకోనున్నట్లు ఉన్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ ప్రావీణ్య, సత్య శారద, అద్వైత్ కుమార్ సింగ్ , దివాకర్ టిఎస్, రిజ్వాన్ భాషా షేక్, రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్లు, సాగునీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు భద్రకాళి చెరువు పూడికతీతను పరిశీలించిన మంత్రులు. రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ,హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలిం చారు. ఇప్పటివరకు చేపట్టిన పూడికతీత పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను మంత్రులు అడిగి తెలుసు కున్నారు. పూడికతీత పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను మాత్రులు ఆదేశించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మెగాస్టార్ చిరంజీవితో సినిమా నయనతార రెమ్యునరేషన్ ఎంతో తెలుసా




కోలీవుడ్ స్టార్ నటి, లేడీ సూపర్ స్టార్ నయనతారకు దక్షిణ భారతదేశంలో విపరీతమైన డిమాండ్ ఉంది. ఓ వైపు స్టార్ హీరోల సినిమాలు చేస్తూనే మరో వైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు చేస్తోందీ అందాల తార. నయనతారను 'లేడీ సూపర్ స్టార్' అని పిలవడానికి కారణం ఆమె పోషించిన పాత్రలే అని చెప్పవచ్చు. తాజాగా ఈ ముద్దుగుమ్మ దక్షిణ భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా మారిందని సమాచారం. భారీ బడ్జెట్ చిత్రాలకు నయనతార సుమారు 10 కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటుంది. గతంలో షారుఖ్ ఖాన్ జవాన్ సినిమాలో నటించినందుకు ఆమె ఇదే స్థాయిలో పారితోషికం అందుకుంది. ఇప్పుడు కూడా దీనిని కొనసాగిస్తోందీ అందాల తార. అయితేఇది ఇప్పుడు దాదాపు రెట్టింపు అయ్యిందని తెలుస్తోంది. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవితో ఒక సినిమా చేయనుందని తెలుస్తోంది. ఈ పాత్ర కోసం ఆమె తన కెరీర్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటోందని తెలుస్తోంది.చిరంజీవి సినిమా కోసం నయనతార 18 కోట్ల రూపాయలు అడిగిందని సమాచారం.

ఈ సినిమాలో ఆమె పాత్రకు ప్రాధాన్యంతో పాటు నిడివి ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. అందుకే నయన్ అంత పెద్ద మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీని గురించి నిర్మాతలు ప్రస్తుతం లేడీ సూపర స్టార్ తో చర్చలు జరుపుతున్నారు. ఒక వేళ ఇదే నిజమైతే, ఆమె దక్షిణ భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి నయనతారే అవుతుంది .ప్రియాంక చోప్రా భారత దేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా గుర్తింపు పొందింది. రాజమౌళి-మహేష్ బాబు సినిమాకు ఆమె 30 కోట్ల తీసుకుంటోందని తెలుస్తోంది. ఇక దీపిక, అలియా, కంగనా రనౌత్ కూడా 15-20 కోట్ల రూపా యల రెమ్యు నరేషన్ తీసుకు ంటున్నట్లు సమాచారం.

ఆ తర్వాతి స్థానంలో నయనతార ఉందని చెబుతున్నారు. అయితే దక్షిణాన మాత్రం నయన తారే టాప్ లో ఉంటోందని టాక్.

# పుష్ప లాంటి సినిమాలు చాలా వచ్చాయ్.. కింగ్ నాగార్జున షాకింగ్ కామెంట్స్




తెలుగు సినిమా ఖ్యాతిని మరింత పెంచిన సినిమాల్లో అల్లు నటించిన పుష్ప కూడా ఉంటుంది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రెండు పార్టులుగా వచ్చిన ఈ మూవీ.. పాన్ ఇండియా లెవెల్లో భారీ హిట్ అందుకుంది. బన్నీ ఈ చిత్రంతో బాలీవుడ్ ప్రేక్షకులను కూడా పలకరించారు. ఎటువంటి అంచనాలు లేకుండా బాలీవుడ్ లో రిలీజైన పుష్ప-1 ఘన విజయాన్ని సాధించింది. ఒక్క బాలీవుడ్ లోనే ఏకంగా రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ క్రమంలో పుష్ప-2 పై కూడా హిందీ ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.వారి అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా వచ్చిన పార్ట్ 2.. విడుదలైన రోజు నుంచే పుష్ప రాజ్ బాక్సాఫీస్ వద్ద తన హవాని చూపించింది. ఒక్క బాలీవుడ్ లోనే వందల కోట్ల రూపాయలను కలెక్ట్ చేసింది. హౌస్ ఫుల్ థియేటర్లతో వరల్డ్ వైడ్ గా పుష్ప-2 1800 కోట్లు వసూలు చేసింది. దీంతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వేవ్స్' సమ్మిట్ లో ఈ సినిమా గురించి కింగ్ నాగార్జున షాకింగ్ కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.వేవ్స్ సమ్మిట్ 2025లో పాల్గొన్న నాగార్జున మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులకు 'పుష్పరాజ్', 'రాకీ భాయ్' లాంటి పాత్రలు కొత్తగా అనిపించకపోవచ్చని అన్నారు. కానీ బాలీవుడ్ ప్రేక్షకులకు అవి సరికొత్త అనుభవం అన్నారు. అలాంటి పాత్రలు చూసినప్పుడు వారు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. కథను నిజాయితీగా చెప్పినప్పుడు అది ఎక్కడైనా వర్కౌట్ అవుతుంది. బాహుబలి ఇందుకు అద్భుత ఉదా హరణ అని తెలిపారు. కేవలం హీరోల ఎలివేషనే కాదు బలమైన కథలతోనే ఆయా చిత్రాలు విజయాలు సాధించాయని చెప్పుకొచ్చారు. నాగార్జునతో పాటు అమీర్ ఖాన్, కరీనా కపూర్, విజయ్ దేవరకొండ సహా పలువురు నటీనటులు ఈ వేడుకకు హాజరయ్యారు.ఇక ఇప్పటికే పుష్ప-3 ర్యాంపేజ్ కూడా రాబోతున్నట్లు ప్రకటించింది చిత్ర యూనిట్. ఈ విషయంపై దర్శకుడు సుకుమార్, హీరో అల్లు అర్జున్ మాత్రం పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వలేదు. కానీ బన్నీ ఫ్యాన్స్ మాత్రం పుష్ప-3 షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందా.. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా చేస్తున్నారు.

# పహల్గాం దాడి తన వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ క్లారిటీ



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల జరిగిన 'రెట్రో' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ క్లారిటీ ఇచ్చారు. ఎవరినీ బాధ పెట్టడం తన ఉద్దేశం కాదన్నారు. మనమంతా ఐక్యంగా ఉండాలని చెప్పారు.'నేను 'రెట్రో' ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు కొందరి మనోభావాలను దెబ్బతీసినట్లు నా దృష్టికి వచ్చింది. దీనిపై క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. ఏ వర్గాన్నీ, ఏ తెగనూ బాధ పెట్టడం నా ఉద్దేశం కాదు. వారిని నేను ఎంతో గౌరవిస్తాను. భారతదేశంలోని ప్రజలంతా ఒక్కటేనని భావిస్తాను. మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి. ఐక్యంగా నిలబడాలి' అని విజయ్ దేవరకొండ అన్నారు.ఇంకా, 'నేను ఏ సమూహంపైనా ఉద్దేశపూర్వకంగా ఎప్పుడూ వివక్ష చూపలేదు. వారందరూ నా కుటుంబసభ్యులు, నా సోదరులే అని అనుకుంటాను. నేను చేసిన వ్యాఖ్యల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నాను. శాంతి గురించి మాట్లాడటమే నా ఏకక లక్ష్యం' అని విజయ్ దేవరకొండ తన ప్రకటనలో స్పష్టం చేశారు.చారిత్రక, నిఘంటు దృష్టి కోణంలోనే నేను ఆ పదాన్ని ఉపయో గించాను. వందల ఏళ్ల కిందట సమాజం, ప్రజలు గుంపులుగా వ్యవస్థీకృతమై ఉండే వాళ్లని నా ఉద్దేశం. అలాంటి సమయంలో రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకునేవి. అంతేకానీ, ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్స్‌ని ఉద్దేశించి నేను వ్యాఖ్యలు చేయలేదు. బ్రిటీష్ వారు భారతదేశాన్ని పాలించడం మొదలుపెట్టిన తర్వాత ఇలా వర్గీకరణ అనేది జరిగింది. అలా జరిగి కనీసం 100 సంవత్సరాలు కూడా పూర్తి కాలేదని విజయ్ దేవరకొండ పేర్కొన్నారు.విజయ్ దేవరకొండ రెట్రో ప్రీరిలీజ్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిపై మండిపడ్డారు. ఉగ్రవాదులకు బ్రెయిన్ ఉండదని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే వందల ఏళ్ల క్రితం ట్రైబ్స్ కొట్టుకున్నట్లు అంటూ దాడినుద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే, గిరిజనులను విజయ్ అవమానించారంటూ తెలంగాణ ట్రైబల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది కిషన్ రాజ్ చౌహాన్, ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# తెలుగు హీరోలకి ముస్లీం పాత్రలు ఎందుకు రాయరు యంగ్ హీరో




తెలుగు చిత్ర పరిశ్రమలో విభిన్న పాత్రల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు 'కమల్ కామరాజు'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన గోదావరి సినిమాలో ఒక పాత్రలో కనిపించాడు కమల్. ఆ తర్వాత ఆవకాయ్ బిర్యానీ సినిమాలో హీరోగా నటించి.. పలు సినిమాల్లో ముఖ్యపాత్రలు పోషించారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ నటించిన 'అర్జున్ రెడ్డి' చిత్రంలో కూడా మంచి నటనతో మెప్పించాడు. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తున్న ఈయన.. రీసెంట్ గానే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ టాలీవుడ్ లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ముస్లిం పాత్రలు ఎందుకు రాయరు..?శేఖర్ కమ్ముల కి అనీష్ కురివిల్లి మంచి ఫ్రెండ్, అనీష్ కూడా దర్శకుడుగా ఆవకాయ్ బిర్యానీ అనే సినిమాను చేశాడు. ఈ సినిమాలో కమల్ హీరోగా నటించిన. దీంట్లో కమల్ ముస్లిం వ్యక్తి. ఒక డిగ్రీ ఫెయిల్ అయిన కుర్రోడు ఆటో నడుపుకుంటూ తన డిగ్రీ కోసం కష్టపడుతూ ఉంటాడు. అంతేకాకుండా ఊరు బాగుండాలి అభివృద్ధి జరగాలి అని కోరుకుంటాడు. ఈ సినిమాలో బిందు మాధవి హీరోయిన్ గా నటించింది. ఒక ఈ సినిమా మినహాయిస్తే తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో అసలు హీరోలకు ముస్లిం పాత్రలు ఎందుకు రాయరు అని రీసెంట్ గా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నలు లేవనెత్తాడు కమల్ కామరాజు.కమల్ కామరాజు ఏమన్నారంటే.. తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోలకు ముస్లిం పేర్లు పెట్టరని వ్యాఖ్యానించారు. ఎందుకు ముస్లిం పేర్లు హీరోలకు పెట్టడం లేదని ప్రశ్నించారు. తమిళ, మళయాలం భాషలలో హీరోలకు ముస్లింల పేర్లు పెడతారని.. ఒక్క తెలుగులోనే రామో.. గీమో అని పెడతారని చెప్పుకొచ్చారు. ఎందుకంటే మన అవగాహన శక్తి అంతే ఉందని ఘాటుగా రెస్పాండ్ అయ్యారు. వీళ్ల అవగాహన శక్తి ఎంత ఉందో.. అంతలోనే సినిమా తీసేస్తారని తెలిపారు.
ఒక డబ్బాలో రాళ్లు వేసి.. ఊపుతూ సౌండ్ వస్తుంది కదా అని ఊపుతూనే ఉంటారు. లేదు వేరే డబ్బాలో వేస్తే.. వేరే సౌండ్ వస్తుంది కదా.. అలా ట్రై చేద్దాం అంటే.. ఇక్కడ సౌండ్ వస్తుంది కదా అని అదే డబ్బాలో రాళ్లు వేసి కొడుతూనే ఉంటారని ఉదాహరించారు. హీరోలకు ముస్లింల పేర్లు పెట్టరు కానీ.. సైడ్ క్యారెక్టర్స్‌కి పెడుతుంటారని అన్నారు.

# థియేటర్లలో ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోని తెలుగు స్టార్ హీరో సినిమా




సినిమా తీస్తున్నామంటే 24 విభాగాలపై దర్శకుడికి పూర్తి అవగాహన ఉండాలి. ప్రతి సన్నివేశాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. మనల్ని నమ్మి నిర్మాత డబ్బులు పెట్టుబడిగా పెడుతున్నాడంటే అతను దేవుడితో సమానం. అతనికి రూపాయికి మరో రూపాయిని లాభంగా తీసుకు రావడానికి కష్టపడాలి. డబ్బు మనదికాదులే సినిమా ఎలా తీసినా చెల్లుబాటవుతుందనుకుంటే అంతకుమించిన తప్పిదం మరొకటి ఉండదు. సినిమాను కూడా ఎలా పడితే అలా తీస్తామంటే కెరీర్ కూడా లేకుండా పోతుంది. ఇటువంటి సంఘటనలు తెలుగు సినీ పరిశ్రమలో తరుచుగా చోటుచేసుకుంటూనే ఉంటాయి. తాజాగా ఇటీవల విడుదలైన రెండు సినిమాలు కూడా కనీసం ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోకుండా ఘోరమైన ఫ్లాప్ ను మూటకట్టుకున్నాయి.అంచనాలు భారీగా ఉండేవికానీ..విజయ్ దేవరకొండ - మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఫ్యామిలీస్టార్ సినిమాను వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానరుపై దిల్ రాజు నిర్మించారు. పరశురామ్ దర్శకుడు. గీతగోవిందం తర్వాత పరశురామ్ - విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో సినిమా కాబట్టి అంచనాలు భారీగా ఉండేవి. విడుదలైన తర్వాత సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఈ సినిమా ఐదోరోజు థియేటర్లలో ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోలేదు. దీనికి దర్శకుడే పూర్తి బాధ్యత వహించాలి. కథ చెప్పేటప్పుడు ఒకటి.. చెప్పిన తర్వాత మరోలా ప్రమాదంలో పడుతుంది.

# ఆమె రాకతో మా ఇంట్లో కొత్త కళ వచ్చింది



నటి శ్రీలీల ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ పాప ఫొటో ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే. చిన్న పిల్లతో ఉన్న ఫొటో పెట్టి 'మా కుటుంబంలోకి కొత్త వ్యక్తి వచ్చేసింది' అని క్యాప్షన్ పెట్టారు. ఇప్పటికే శ్రీలీల ఇద్దరు దివ్యాంగులను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సోషల్ మీడియాలో మరోపాప ఫొటో చూసేసరికి అంతా మరో పాపను దత్తత తీసుకొందా? లేక ఎవరీ పాప అంటూ సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. అయితే తాజాగా ఆ పాప ఎవరో చెబుతూ శ్రీలీల మరో ఫొటో పోస్ట్ చేశారు. ఆమె తన సోదరి కుమార్తె అని చెప్పారు " సోదరి కుమార్తె మా ఇంటికి కొత్త కళ తీసుకొచ్చింది. ముఖ్యంగా పిన్నిలో మరింత జోష్ నింపింది" అని పేర్కొన్నారు.వరుస చిత్రాలతో బిజీగా ఉంది శ్రీలీల. మరో పక్క డాక్టర్ చదువుతోంది. టాలీవుడ్‌లో వరుస సినిమాలతో అలరిస్తోన్న శ్రీలీల బాలీవుడ్‌లోనూ అవకాశం అందుకుంది. కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ ఏడాది దీపావళికి ముందుకు రానుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న 'పెద్ది'లో శ్రీలీల ఓ ప్రత్యేక గీతంలో కనిపించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# వెంకీతో మరో సినిమాకు శ్రీకారం..



హిట్ 1, హిట్ 2 సినిమాలతో సక్సెస్‌ఫుల్ జర్నీ కొనసాగిస్తున్నారు దర్శకుడు శైలేష్ కొలను ఇప్పుడు 'హిట్ 3'తో మరో హిట్ తన ఖాతాలో వేసుకొన్నాడు. అయితే మధ్యలో వెంకటేశ్‌తో చేసిన 'సైంధవ్' డిజాస్టర్ అయింది. వెంకటేష్‌కి 75వ సినిమా ఇది. ఈ సినిమా పరాజయం శైలేష్ పరుగులకు బ్రేక్ వేసింది. అయితే.. త్వరలోనే వెంకీతో మరో సినిమా చేస్తానని, ఎలాగైనా హిట్ కొడతానని నమ్మకంతో చెబుతున్నాడీ దర్శకుడు. 'శైంధవ్' ఫ్లాప్ తర్వాత వెంకటేష్ తనకు మానసికంగా అండగా నిలిచారని, ఇద్దరి మధ్య బాండింగ్ పెరిగిందని, మెంటర్‌గా మారారని చెప్పారు.ప్రతీ విషయంలోనూ వెన్నుదన్నుగా నిలిచారని అలాంటి హీరోకి హిట్ ఇవ్వలేకపోయానన్న బాధ బాగా ఉందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శైలేష్. అందుకే వెంకీతో ఓ సినిమా తీసి హిట్ కొట్టి పాత లెక్క తీర్చుకుంటానని అంటున్నారు. తాజాగా హిట్ -3 సక్సెస్‌గా ఆడుతోంది. దీంతో వెంకటేష్ నుంచి పిలుపు రావచ్చని ఆశిస్తున్నాడు దర్శకుడు. శైలేష్ వరుసగా యాక్షన్ థ్రిల్లర్లు, ఇన్వెస్టిగేషన్ డ్రామాలే తీస్తున్నాడు. ప్రస్తుతం ఆ జానర్‌కు కాస్త బ్రేక్ ఇవ్వాలనుకొంటున్నాడట. ఆయన రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఓ కథని సిద్ధం చేయాలనుకొంటున్నారట. వినోదాత్మక చిత్రాలంటే వెంకటేశ్ గుర్తొస్తారు. అందుకే వెంకీ కోసం కామెడీ టచ్ ఉన్న కథని రాసుకొంటే కాంబో సెట్ అయినట్లు అవుతుంది.

# అప్పుడే ఓటీటీకి.. అజిత్ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ ఎందులో.. ఎప్పటి నుంచంటే ఇప్పుడైనా చూస్తారా




గత నెలలో థియేటర్లలోకి వచ్చి తెలుగు ప్రేక్షకులను తీవ్రంగా నిరాశ పర్చిన చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రానికి విశాల్‌కు మార్క్ ఆంటోని వంటి బ్లాక్ బస్టర్ అందించిన అధిక్ రవిచంద్రన్ దర్వకత్వం వహించగా ప్రముఖ తెలుగు అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. త్రిష కథానాయికగా నటించింది. తెలుగు కమెడియన్ సునీల్, మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాశ్ వారియర్ కీలక పాత్రలు చేశారు. ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం తమిళ నాట బంపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ కి వచ్చేందుకు రెడీ అయింది.కథ విషయానికి వస్తే.. పెద్ద అండర్ వరల్డ్ డాన్ అయిన ఎ.కె. ఫ్యామిలీ కోసం కొన్ని నేరాలపై అరెస్ట్ అయి చాలా కాలంగా జైల్లో ఉంటాడు. భార్య ఆ విషయాలేవి కుమారుడు విహాన్‌కు తెలియకుండా దాచి పెడుతుంది. ఓ రోజు విహాన్ తండ్రిని చూడాల్సిందే అని బలవంతం చేయడంతో జైల్లో ఉన్న ఏకే కుటుంబాన్ని కలవడం కోసం బయట ఇ ప్రపంచంలో అడుగు పెడతాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861